

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


పార్వతీపురం (చైతన్య రథం): పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0లో పాల్గొని.. విద్యపై ప్రభుత్వ ఆలోచనలు పిల్లలతో పంచుకోవడం హ్యాపీ అనిపించింది. నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకున్నాను. విద్యాశాఖలో కొత్తగా అమల్లోకి తెచ్చిన విధానాలపై స్వయంగా క్లాస్‌రూంలో కూర్చుని పిల్లలతో చర్చించాను. 'కలలకు రెక్కలు' పథకంతో విదేశీ విద్యకు అవకాశం కల్పించడం, స్టూడెంట్ ఇన్నోవేటర్స్ సమ్మిట్ నిర్వహణపై ప్రభుత్వ ఆలోచనలను వివరించాను. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడేలా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను నిర్వహించిన విద్యామంత్రి నారా లోకేష్‌కు, ఆ శాఖ అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు.

**సీఎం చంద్రబాబు నాయుడు**




# మీ కలలకు.. నా రెక్కలు!

## విద్యార్థులకు అభయమిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వినూత్న పథకంతో విదేశీ విద్యకు సహకారం
- పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు
- త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్షిప్ సమ్మిట్
- మూడేళ్లల్లో ఏపీ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించాలి...
- మట్టిలో మాణిక్యాలను వెలికితీసే బాధ్యత మనదే
- ప్రయివేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్
- విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తోన్న లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0లో సీఎం చంద్రబాబు
- భామిని ఏపీ మోడల్ స్కూల్‌ను పరిశీలించి.. విద్యార్థులతో ముచ్చట్లు

2





3

## కలిసి సాగుదాం.. కలిసి ఎదుగుదాం!



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన విజయవంతంగా ముగిసింది. అంతకుముందు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. అక్కడి నుంచి నేరుగా విమానాశ్రయానికి చేరుకున్న పుతిన్‌కు విదేశాంగ మంత్రి జైశంకర్ వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం..' అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీ చేరన పుతిన్‌కు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలకడం తెలిసిందే. శుక్రవారం ఉదయం ఆయనకు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. అనంతరం రోజంతా వివిధ కార్యక్రమాల్లో తీరిక లేకుండా గడిపిన పుతిన్.. భారత్-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా భారత్-రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనం సహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ బహుమతులు అందించారు. రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షీదాబాద్‌కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రానుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్‌ను పుతిన్‌కు మోదీ బహూకరించారు.

(జాతీయం పేజీలో)



4

## గ్లోబల్ సమ్మిట్‌కు మీరు రావాలి..

- సీఎం చంద్రబాబుకు టి.మంత్రి కోమటిరెడ్డి ఆహ్వానం




4

## ఐటీ మంత్రి లోకేష్ మళ్లీ.. ఫారిన్ టూర్

- పెట్టుబడుల సాధనకు అమెరికా, కెనడాకు పయనం

# బడే.. మన బలం!

## విద్యతోపాటు నైతిక విలువలూ అలవడాలి.. విద్యార్థులకు లోకేష్ పిలుపు

- ప్రభుత్వ పాఠశాలలపట్ల పేరెంట్స్ మైండ్‌సెట్ మారాలి
- 2029నాటికి దేశంలో నెం.1గా ఏపీ విద్యా వ్యవస్థ
- పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా విధానం
- భామిని మెగా పీటీఎంలో విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

ప్రభుత్వ పాఠశాలలంటే కొంతమందికి చిన్న చూపుంది. పేరెంట్స్‌లో ఆ మైండ్‌సెట్ మారాల్సిన అవసరముంది. 2029కల్లా రాష్ట్రంలో విద్యారంగాన్ని నెం.1 చేసే బాధ్యత తీసుకుంటా. టెక్నాలజీతో జోడించి మెరుగైన విద్యను అందిస్తా. మూడేళ్లలో మోడల్ ఎడ్యుకేషన్ సాధించాలని సీఎం ఆదేశించారు. ఆ ఆదేశాలను తు.చ తప్పకుండా అమలు చేసేందుకు కృషిచేస్తాం. తల్లి రుణం, తండ్రి రుణం, గురువు రుణం. ఇవి ప్రతి ఒక్కరూ తీర్చాల్సినవి. శ్రీకాకుళానికి చెందిన ప్రముఖ కథా రచయిత కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు మరో గొప్ప మాట చెప్పారు. తీర్చాల్సిన రుణం మరొకటుందన్నారు. అదే సామాజిక రుణం. మనకి ఎంతో ఇస్తున్న సమాజానికి తిరిగి ఎంతోకొంత ఇవ్వాలి. బడిని బాగుచేసి సామాజిక రుణం తీర్చుకుందాం.

**-నారా లోకేష్**


## అద్భుతం.. ఉద్భవ్ 2025



8

ఏపీలో ఈఎంఆర్ఎస్ సాంస్కృతిక, సాహిత్య, కళా ఉత్సవ్ ఉద్భవ్-2025 ఉత్సవం ఆనందోత్సాహాల మధ్య అద్భుతంగా సాగాయి. ఉత్సవాలను సక్సెస్ చేసి ఏపీ తన ప్రతిష్టను నిలుపుకుంది.

## విద్యార్థులే.. భారత్ భవిష్యత్



10

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో విద్యార్థులతో కలిసి కూర్చున్న దృశ్యం

# ‘కలలకు రెక్కలు’ తోడుగుతా

- వినూత్న పథకంతో విదేశీ విద్యకు సహకారం
- పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు
- త్వరలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్
- మూడేళ్లలో ఏపీ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించాలి...
- మట్టిలో మాణిక్యాలను వెలికితీసే బాధ్యత మనదే
- ప్రయివేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లలోని టీచర్లే బెస్ట్
- విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తోన్న లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0లో సీఎం చంద్రబాబు
- భామిని ఏపీ మోడల్ స్కూల్‌ను పరిశీలించి.. విద్యార్థులతో ముచ్చట్లు



పార్వతిపురం (చైతన్య రథం): విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీనికోసం ‘కలలకు రెక్కలు’ పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. విదేశీ విద్య కోసం ఎంత ఖర్చవుతుందో అంతమేర పావలా వడ్డీకే రుణం ఇప్పిస్తామని సీఎం ప్రకటించారు. ఉన్నత, విదేశీ విద్య అభ్యసించాలనే కోరికలు, ఆశలను విద్యార్థులు చంపుకోవాల్సిన అవసరం లేదన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్–3.0 కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం భామిని గ్రామంలో ఏపీ మోడల్ హైస్కూల్లో జరిగిన పీటీఎం 3.0లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్, టీచర్, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్‌ను పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో కలిసి కూర్చుని చూశారు. ఈ సందర్భంగా భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...“రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయి. దీనికి అందరూ సహకరించాలి. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారు. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకునేందుకు... దానికి అనుగుణంగా విశ్లేషించుకుని స్కై, మౌంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోంది. నేను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉంది. పిల్లలు కూడా వాటిని అందిపుచ్చుకుంటున్నారు. పరీక్షలు జరిగిన తర్వాత సమర్థత తెలుసుకోవడం కాకుండా... ఎప్పటికప్పుడు పిల్లల చదువును విశ్లేషించేలా క్లిక్కర్ బాగా పనిచేస్తోంది. పిల్లలు మట్టిలో మాణిక్యాలు... సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరు. అంధ క్రికెట్ క్రీడాకారిణి కరుణకుమారి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అంధ మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌ను సాధించింది. విద్యా విధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. నిరంతరం ఫీడ్ బ్యాక్ తీసుకుంటోంది. అందుకే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాం. అంతే కాకుండా... ఈ తరహా సమావేశాల్లో అందరూ పాల్గొంటున్నాం. పల్నాడులో మెగా పీటీఎంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. అలాగే ప్రజా ప్రతినిధిలందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు” అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## కష్టంగా కాదు... ఇష్టంగా చదవండి

‘ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారు. కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి. పిల్లలే శ్రీరామ రక్ష. పిల్లలే భవిష్యత్. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నాం. విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. దానికి సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరాం చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్ లు ఉండేవి. ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించాం. శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పని చేస్తున్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదు.. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. షైనింగ్ స్టార్స్ పేరుతో ప్రతిభా అవార్డులు ఇస్తున్నాం. విద్యలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు క్లస్టర్ అప్రోచ్ ద్వారా ప్రయత్నిస్తున్నాం. ప్రపంచంలో ఉన్న బెస్ట్ లెర్నింగ్ విధానాలు అధ్యయనం చేస్తున్నాం. విదేశాలకు వెళ్లి టీచర్లు అధ్యయనం చేస్తున్నారు. టీచర్లను రిక్రూట్ చేయకుండా చదువు చెబితే అది బూటకమే అవుతుంది. ప్రభుత్వ టీచర్లను నియమించాం... చక్కటి చదువు చెప్పిస్తున్నాం. మెగా డీఎస్సీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ దాన్ని సమర్థంగా ఎదుర్కొని ఏడాదిలోనే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం. ట్రాన్స్‌ఫర్లను పారదర్శకంగా నిర్వహించాం. పిల్లలకు అవసరమైన విద్యను అందిస్తాం... దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టే బాధ్యత విద్యార్థులకూ ఉంది” అని సీఎం ఉద్బోధించారు.

## విద్యార్థులు... వినూత్న ఆలోచనలు

“ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక టీచరుకు 18మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఒక టీచరుకు 25 మంది పిల్లలు ఉన్నారు. అంటే ప్రభుత్వ స్కూళ్లే బెటర్ అని అర్థమవుతుంది. స్కూళ్లకు ఇంత మంది టీచర్లను రిక్రూట్ చేశాం... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితి రావాలి. గతంలో టీచర్లను అవమానించారు... మద్యం షాపుల దగ్గర నిలబెట్టారు. టీచర్లను గౌరవించే బాధ్యత మాది... పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది. ఏపీ విద్యా రంగాన్ని దేశంలో నెంబర్ 1 చేయాలి. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్థం చేసింది... మేం సరి చేస్తున్నాం. విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాం... పిల్లలు అదరగొట్టారు. వచ్చే ఏడాది జనవరిలో స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించాలని భావిస్తున్నాం. ఏడో తరగతి నుంచి వినూత్నంగా ఆలోచించాలి. గ్రూప్‌గా... వ్యక్తిగతంగా ఇన్నోవేషన్స్ చేసేలా ఆలోచన చేయాలి. ఇన్నోవేటివ్‌గా ఆలోచించే వారిని జిల్లాల స్థాయిలో గుర్తిస్తాం. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో జరిగే ఇన్నోవేటర్స్ పార్టనర్ షిప్ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పిస్తాం. ఆ సదస్సుకు వివిధ ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తాం. పిల్లల ఆలోచనలు బాగుంటే వారి ప్రతిభను గుర్తించి రివార్డులు అందిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లోనూ సోలార్ ప్యానెళ్లు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేయాలి” అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఏపీలోని విద్యార్థుల బాధ్యత విద్యా మంత్రిదే

“మంత్రి లోకేష్ చదువుకునే రోజుల్లో ఎలా చదువుతున్నారనే విషయన్ని తెలుసుకునేందుకు నేను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదు... లోకేష్‌కు చదువు చెప్పే టీచర్లతో నేను ఎప్పుడూ మాట్లాడలేదు. అంతా లోకేష్ తల్లి భువనేశ్వరీనే చూసుకునేవారు. కొన్ని అంశాల్లో లోకేష్‌కు ఫౌండేషన్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించాం. తర్వాత చక్కగా చదువుకున్నారు. ఇప్పుడు మంత్రి అయ్యారు. రాజకీయాల్లోకి రమ్మని లోకేష్‌ను నేను ఫోర్స్ చేయలేదు. వ్యాపారంమీద ఇంట్రెస్ట్ ఉంటే వ్యాపారమే చేసుకోవాలని కూడా సూచించాను. కానీ లోకేష్ రాజకీయాల్లోకి ఇష్టంతో వచ్చారు. విద్యా శాఖ చాలాకష్టంగా ఉంటుందని చెప్పినా... విద్యా విధానాన్ని తీర్చిదిద్దేలా పని చేస్తానని లోకేష్ చెప్పారు. దానికి అనుగుణంగానే విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. భువనేశ్వరి లోకేష్‌ను స్టాన్‌ఫోర్డ్ వరకు తీసుకెళ్లారు.

ఇప్పుడు రాష్ట్ర విద్యార్థులను కూడా ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యా మంత్రి లోకేష్‌దే” అని ముఖ్యమంత్రి అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అమలు అవుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ పాటించాలని ముఖ్యమంత్రి సూచించారు. సభ అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సహా విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.











# పేరెంట్స్ మైండ్‌సెట్ మారాలి

- ప్రభుత్వ పాఠశాలలపట్ల దృక్పథం మార్చుకోవాలి
- 2029నాటికి దేశంలో నెం.1గా ఏపీ విద్యా వ్యవస్థ
- పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా విధానం
- విద్యతోపాటు నైతిక విలువలూ విద్యార్థులకు అలవడాలి
- భామిని మెగా పీటీఎంలో విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్



పాలకొండ (చైతన్య రథం): ప్రభుత్వ పాఠశాలలు అంటే కొంతమందికి చిన్న చూపుంది. ఆ మైండ్‌సెట్ మారాల్సిన అవసరం ఉంది. 2029కల్లా రాష్ట్రంలో విద్యారంగాన్ని నెం.1 చేసే బాధ్యత తీసుకుంటా. టెక్నాలజీతో జోడించి మెరుగైన విద్యను అందిస్తా. మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయన ఆదేశాలను తు.చ తప్పకుండా అమలు చేసేందుకు కృషిచేస్తామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. పాలకొండ నియోజకవర్గం భామిని ఏపీ మోడల్ స్కూలులో నిర్వహించిన మెగా పీటీఎం 3.0లో సీఎం చంద్రబాబుతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "తల్లి రుణం, తండ్రి రుణం, గురువు రుణం. ఇవి ప్రతి ఒక్కరు తీర్చాల్సినవి. శ్రీకాకుళానికి చెందిన ప్రముఖ కథా రచయిత కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు ఒక గొప్ప మాట చెప్పారు. మనం తీర్చాల్సిన ఇంకో ముఖ్యమైన రుణం ఉందన్నారు. అదే సామాజిక రుణం. సమాజం మనకి ఎంతో ఇస్తోంది. సమాజానికి మనం ఎంతోకొంత తిరిగి ఇవ్వాలి. బడిని బాగుచేసి సామాజిక రుణం తీర్చుకుందాం. ఆయన ఇప్పుడు మనమధ్య లేరు. కానీ, ఆయన రాసిన కథలు, లక్ష కథలతో అయన ఏర్పాటు చేసిన కథానిలయం ఎప్పటికీ మనతోనే ఉంటుంది. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ మన కారా మాష్టారు. ఆయన గురించి మీరంతా తెలుసుకోవాలి" మంత్రి లోకేష్ ఉద్బోధించారు.

## అంతాకలసి బడిని బలోపేతం చేద్దాం

"దేశ భవిష్యతు క్లాస్‌రూమ్ నుండే ప్రారంభం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు బలంగా నమ్ముతారు. ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను ఇవ్వాలనేది మన సీఎం కల. అయన కల నేరవేరాలంటే విద్యావ్యవస్థకు పూర్వ వైభవం తేవాలి. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి. బడిని బలోపేతం చెయ్యాలి. అందరిని బడితో అనుసంధానం చేయాలి. అదే లక్ష్యంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసే వేదిక మెగా పిటిఎం ప్రారంభించాం. మొదటి మెగా పిటిఎం బాపట్లలో చేసాం. రెండో మెగా పిటిఎం సత్యసాయి జిల్లాలో చేసాం. మూడో మెగా పిటిఎం పార్వతీపురం మన్యం జిల్లాలో చేస్తున్నాం. ఈ మూడు మెగా పిటిఎం కార్యక్రమాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. అభివృద్ధి వికేంద్రికరణ ఎలా చేస్తున్నామో అన్ని ప్రాంతాల్లో విద్యపై కూడా ఫోకస్ పెట్టాం" అని వివరించారు.

## ఎన్ని పనులున్నా పీటీఎంకు వెళ్తా

"పిల్లలు దేవుడితో సమానం. పిల్లలు మన భవిష్యతు. పిల్లలంటే నాకు బాగా ఇష్టం. అందుకే నేను విద్యాశాఖ ఎంచుకున్నా. మిమ్మల్ని చూస్తే నా పీటీఎం గుర్తుకు వస్తోంది. క్లాస్‌లో మాది అల్లరి బ్యాచ్. మాక్లాస్ టీచర్ ఎప్పుడూ అమ్మకి కంప్లయింట్ చేసేది. మా నాన్న నా పీటీఎంకు రాలేదు. మీ పీటీఎంకి సీఎం వచ్చారు. మీరంతా అదృష్టవంతులు. ఎంత పని వత్తిడి ఉన్నా దేవాన్ష్ పీటీఎంకు వెళ్తా. పిల్లలు ఇంత కాన్ఫిడెన్స్‌గా మాట్లాడటం చూసి ఆశ్చర్యపోయా. మన పిల్లలు అద్భుతంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు" అని మంత్రి లోకేష్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఒక తల్లికష్టం రాష్ట్రానికి సీఎంని చేసింది

చదువు విలువ గురించి మీకు ఒక కథ చెప్తాను. ఆ కాలంలో మన దేశాన్ని బ్రిటిష్ వాళ్లు పరిపాలిస్తున్నారు. ఒక అబ్బాయి తల్లి కష్టపడి కొడుకుని చదివించారు. ఒకసారి కొడుకుకి మూడు రూపాయలు ఫీజు కట్టాలి. ఆమె దగ్గర డబ్బులు లేవు. తన పుట్టింటి వాళ్లు ఇచ్చిన పట్టుచీర తాకట్టుపెట్టి ఫీజు కట్టారు. తల్లిపడిన కష్టానికి ఫలితం దక్కింది. తల్లి కష్టపడటం చూసిన కొడుకు కష్టపడి చదివాడు. బారిస్టర్ అయ్యాడు, ఒక పేపర్‌కి ఎడిటర్ కూడా అయ్యాడు. స్వాతంత్ర్య సమరయోధుడుగా మారి బ్రిటిష్ వాళ్ళను ఎదురించాడు. స్వాతంత్ర్యం వచ్చాక ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. స్వాతంత్ర్యం రాకముందే చదువు విలువ తెలుసుకున్న ఆ తల్లి పేరు సుబ్బమ్మ. ఇది పిల్లలంతా మర్చిపోకూడదు. మనం ఈస్థాయికి రావడానికి తల్లిదండ్రుల త్యాగాలున్నాయి. మనకు జ్వరం వస్తే వారు బాధపడతారు. వారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత మీపై ఉంది" అని పిల్లలకు ఉద్బోధించారు.

## విద్యతోపాటు నైతిక విలువలూ ముఖ్యమే

"పిల్లల భవిష్యత్తు బాగుండాలి అంటే విద్య ఒక్కటే సరిపోదు. నైతిక విలువలు కూడా ఉండాలి. అందుకే మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చాగంటి కోటేశ్వరరావు గారిని నైతిక విలువలు నేర్పడానికి సలహాదారుగా నియమించారు. చాగంటి కేబినెట్ ర్యాంకు ఇచ్చినా ప్రభుత్వ వాహనం, ఫోన్ వాడటం లేదు. విద్యార్థుల కోసం ఆయన నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించారు. 6వ నుండి 10వ తరగతి పిల్లలకు నైతిక విలువల పాఠాలు చెబుతున్నాం. విజయవాడలో విలువల విద్యా సదస్సు ఏర్పాటు చేసాం. ఎవరైనా అరగంట మాట్లాడితే బోర్ కొడుతుంది. కానీ చాగంటి గారు మాట్లాడుతుంటే పిన్ డ్రాప్ సైలెన్స్.ఆయన మాట్లాడుతుంటే 2గంటలు పాటూ నేను, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అంతా అలా వింటూ ఉండిపోయాం. తల్లి ప్రేమ, నాన్న త్యాగం, గురువు గొప్పతనం గురించి అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. ఆయన ఒక గొప్ప మాట చెప్పారు. మన తల్లితో చెప్పుకోలేని పనులు మనం అస్సలు చెయ్యకూడదని అన్నారు. ఇంకో ముఖ్యమైన విషయం.. మొన్న పుట్టపర్తిలో సత్య సాయిబాబా శత జయంతి వేడుకల్లో పాల్గొన్నాను. గ్రౌండ్‌లో వేలమంది విద్యార్థులు కింద 3 గంటలు కూర్చున్నారు. ప్రోగ్రామ్ అయ్యక అంతా లేచి నీట్‌గా గ్రౌండ్ క్లీన్ చేసి వెళ్ళారు. ఒక్క పేపర్ ముక్క కూడా లేదు. మనం కూడా మన స్కూల్స్‌ని అంతే నీట్‌గా ఉంచుకోవాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## స్టూడెంట్ అసెంబ్లీలో అద్భుత ప్రదర్శన చేశారు

"రాజ్యాంగ దినోత్సవం రోజు అమరావతిలో నిర్వహించిన స్టూడెంట్ అసెంబ్లీలో విద్యార్థులు అద్భుత పనితీరు కనబర్చారు.

- (మిగతా వివరాలు 4లో)





# సీఎం చంద్రబాబును కలిసిన టి.మంత్రి కోమటిరెడ్డి

## 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ఆహ్వానం





అమరావతి (చైతన్య రథం): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరపతలపెట్టిన కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో



నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు.

# ఉప ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు

## మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): చిలకలూరిపేట శారదా జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం 3.0కి హాజరైన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విద్యా మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "శారదా జెడ్పీ హైస్కూలు లైబ్రరీకి పుస్తకాలు, ర్యాక్‌లు, 25 కంప్యూటర్లు అందిస్తామని ప్రకటించిన పవనన్నకు ధన్యవాదాలు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా మన విద్యావ్యవస్థను 2029 నాటికి దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ సీఎం అందిస్తున్న సహకారం, ప్రోత్సాహం ఎనలేనిది" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# మంత్రి లోకేష్ మళ్లీ విదేశీ పర్యటన

- 6నుంచి 10వరకు అమెరికా, కెనడా టూర్
- ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ ఈనెల 6నుంచి 10 వరకు 5 రోజులపాటు అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. 6న తొలిరోజు డల్లాస్‌లో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు.

8, 9 తేదీల్లో శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమవుతారు. 10న కెనడాలోని టొరంటోలో పర్యటిస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి. పెట్టుబడుల సాధనకు గత 18నెలల్లో మంత్రి లోకేష్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకుగల అనుకూలతలను వివరిస్తూ ఇప్పటివరకు మంత్రి లోకేష్ చేసిన పర్యటనలతో ఇటీవల విశాఖలో జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీకి భారీగా పెట్టుబడులు పోటెత్తాయి.

# పేరెంట్స్ మైండ్‌సెట్ మారాలి

(3వ పేజీ తరువాయి)

మాక్ అసెంబ్లీలో శాసనసభ్యులకన్నా అద్భుతంగా మాట్లాడి మా అందరికీ దశ,దిశ ఇచ్చారు. ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ఉంది. మహిళలను కించపర్చే పదాలు గాజులు తొడుక్కున్నావా? చీరకట్టుకున్నావా? అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలకు ఫుల్‌స్టాప్ పెట్టండి. విద్యామంత్రి లోకేష్ అలాంటివి వాడొద్దని చెప్పాడని చెప్పండి. మహిళలను మగవారితో సమానంగా గౌరవించినపుడే సమాజం అభివృద్ధి సాధిస్తుంది. నిజమైన మార్పు ప్రాథమిక పాఠశాల నుంచే మొదలవుతుంది. రాజ్యాంగం మనకి కొన్ని హక్కులు ఇచ్చింది. అవి మీకు తెలియాలని బాలల భారత రాజ్యాంగం పుస్తకం తెచ్చాం. ఆ పుస్తకం అందరూ చదవాలి" అని మంత్రి లోకేష్ సూచించారు.

### రాజకీయాలకు అతీతంగా స్కూళ్లు

"పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా విధానం. అందుకే ఇప్పుడు స్కూళ్లలో ఎక్కడా ఎక్కడా సిఎం, డిప్యూటీ సిఎం, నా ఫోటో లేదు. విద్యను రాజకీయాలను దూరంగా పెట్టాలన్న సిఎంగారి ఆదే శాలను అమలు చేస్తున్నాం. ఇప్పుడు స్కూళ్లకు రాజ కీయ పార్టీల రంగులు లేవు. పాఠశాలల్లో రాజకీయ కార్యక్రమాలు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్ ఇస్తున్నాం. డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్నబియ్యంతో మధ్యాహ్నభోజనం పెడు తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు



తెచ్చాం. క్లిక్కర్ టెక్నాలజీ తీసుకువచ్చాం. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ పంపాలని ఆదేశించారు. అక్కడ నేర్చుకొని ఆ క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే బాధ్యత తీసుకుంటా. లీప్ యాప్ ద్వారా మీ పిల్లల మార్కులు, అటెండెన్స్, ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుంది. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రులు, పిల్లలను అనుసంధానం చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

### సంస్కరణలు అమలు చేస్తున్నాం

"రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చాం. 9600 పాఠశాలల్లో వన్ క్లాస్ %-% వన్ టీచర్ విధానాన్ని అమలుచేస్తున్నాం. కరికులంలో మార్పులు చేసాం. టీచర్ ట్రాన్సఫర్ యాక్ట్ తీసుకొచ్చి పారదర్శకంగా బదిలీలు చేశాం. మౌలిక సదుపాయాల నుండి ఫలితాల వరకు పాఠశాలలకు స్టార్ రేటింగ్‌లు ఇచ్చాం. హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ తీసుకొచ్చాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ టార్గెట్ గా పెట్టుకున్నాం. స్కూల్స్ లో మానసిక ఆరోగ్యం, కెరీర్ కౌన్సిలర్లను నియమించాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ ఐచ్ఛికం చేశాం. ఇన్నోవేటివ్ టీచర్స్ ను గుర్తిస్తున్నాం. మా అంతిమ లక్ష్యం విద్యార్థి అభ్యాస ఫలితాలు. లీప్ యాప్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభిప్రాయం ఇవ్వండి" అని కోరారు.

### పవనన్న సలహాలు ఇస్తున్నారు

"విద్యావ్యవస్థలో మార్పు తెచ్చేందుకు నాకు పవనన్న సలహాలు ఇస్తున్నారు. స్కూళ్ల స్థితిగతులపై డిస్కస్ చేస్తున్నాం. టీమ్ వర్క్ గా పనిచేస్తున్నాం. పవనన్నకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. విద్యావిధానంలో సంస్కరణలు తేవాలనుకున్నపుడు టీచర్ ట్రాన్సఫర్ యాక్ట్‌పై 30నిమిషాలు చర్చ జరిగింది. యువకులం, ఉత్సాహవంతులం, మేం మిసైల్ అయితే చంద్రబాబు జిపిఎస్ లాంటివారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉచితంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాం, షూ, బెల్ట్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు, నాణ్యమైన విద్య లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా -అన్నీ ఉంటాయి. పదోతరగతి, ఇంటర్ లో ప్రతిభ కనబర్చిన వారికి షైనింగ్ స్టార్స్ అవార్డు కూడా ఇచ్చాం.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఏపీ ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి, భామిని ఏపీ మోడల్ స్కూలు ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.








చైతన్యరథం

# పండుగలా మెగా పీటీఎం

- పెద్దఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు
- గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ లాంఛనంగా ప్రారంభించిన సీఎం
- ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన సీఎం
- నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు



పాలకొండ (చైతన్య రథం): పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(మెగా పీటీఎం 3.0) ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ముందుగా భామిని ఆదర్శ పాఠశాల ఆవరణానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఎం, మంత్రి లోకేష్ ఇంటరాక్ట్ అయ్యారు.

గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి లోకేష్ వివరించారు. ఎఫ్ఎల్ఎన్ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, ప్రోగ్రెస్ రిపోర్ట్ లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. అనంతరం జాదూ పిటార్, గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ ను పరిశీలించారు.

## పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్ సందర్శన

పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్ ను మంత్రి లోకేష్ తో కలిసి చంద్రబాబునాయుడు పరిశీలించారు. వివిధ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలు, ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు.

## విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి

ల్యాబ్‌లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ పాఠశాలలోని తొమ్మిదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌లు, హాజరు శాతంను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల అభ్యసన ఫలితాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి వాకబు చేశారు. తల్లిదండ్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.


## ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం

భామిని ఆదర్శ పాఠశాల వేదికగా ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి మంత్రి నారా లోకేష్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. తరగతి గదిలో వీడియో ప్రదర్శించి క్లిక్కర్ విధానం ద్వారా స్టూడెంట్ అసెస్ మెంట్ చేశారు. క్లిక్కర్ విధానంలో 2,300 వీడియోలు రూపొందించినట్లు ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబునాయుడుకు వివరించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను పురస్కరించుకుని సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాలవార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత,స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర,నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్‌ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మంత్రి లోకేష్ భోజనం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యపై ప్రభుత్వ ఆలోచనలు పిల్లలతో పంచుకున్నాను

### మెగా పీటీఎం 3.0పై సీఎం చంద్రబాబు ట్వీట్

పార్వతీపురం (చైతన్య రథం): పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో పాల్గొని.. విద్యపై ప్రభుత్వ ఆలోచనలు పిల్లలతో పంచుకున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మెగా పీటీఎం 3.0పై ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకున్నాను. విద్యాశాఖలో కొత్తగా అమల్లోకి తెచ్చిన విధానాలపై స్వయంగా క్లాస్‌రూంలో కూర్చుని పిల్లలతో చర్చించాను. కలలకు రెక్కలు పథకంతో విదేశీ విద్యకు అవకాశం కల్పించడం, స్టూడెంట్ ఇన్నోవేటర్స్ సమ్మిట్ నిర్వహణపై ప్రభుత్వ ఆలోచనలను వివరించాను. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడేలా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను నిర్వహించిన విద్యామంత్రి నారా లోకేష్‌కు, ఆ శాఖ అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

చైతన్యరథం


LEAP


SEWING AIDS


MEGA
P.T.M
05-12-25




Loop the loop


BIOLOGY LAB




GUEST LECTURE






GREAT


Ampere Rule
Center Gravity Toy
Hand Battery

## సామాన్యుడినైన నన్ను విఎంఆర్ డిఎ చైర్మన్ చేశారు...!

# లోకేషన్న స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చా!





(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ఎటువంటి రాజకీయ నేపథ్యంలేని కుటుంబం నుంచి వచ్చిన సామాన్యుడినైన నన్ను రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విఎంఆర్ డిఎ చైర్మన్ ను చేశారు, పనితీరు ఆధారంగా సాధారణ కార్యకర్తలను సైతం గుర్తించి ఉన్నత పదవులు ఇవ్వడం ఒక్క తెలుగుదేశం పార్టీలోనే సాధ్యమని అంటున్నారు విఎంఆర్ డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్. యువనేత లోకేష్ స్ఫూర్తితో టిఎన్ఎస్ఎఫ్ నేతగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రణవ్ అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత స్థానానికి చేరుకున్నారు. జగన్ పాలనలో విద్యార్థి సమస్యలపై పోరాడినందుకు అక్రమ నిర్బంధానికి గురై జైలుకు కూడా వెళ్లారు. అతిపిన్నవయసులో రాష్ట్రంలోనే అతిపెద్దదైన విఎంఆర్ డిఎ చైర్మన్ పదవి చేపట్టిన ప్రణవ్ అంతరంగం ఆయన మాటల్లోనే...

### అక్రమ కేసుపెట్టి జైలులో పెట్టారు!

విశాఖపట్నంలో మాది ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం. 2012లో సమైక్యాంధ్ర విద్యార్థి జెఎసి చైర్మన్ గా చురుగ్గా పనిచేస్తున్న నన్ను యువనేత లోకేష్ హైదరాబాద్ పిలిపించి విశాఖ నగర టిఎన్ ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా నియమించారు. ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి సమస్యలపైన, సంక్షేమ హాస్టళ్లలో తిష్టవేసిన సమస్యలపైన పోరాడాను. యాంటీ ర్యాగింగ్ పై అవగాహన, మెంబర్ షిప్ డ్రైవ్ లో చురుగ్గా పాల్గొన్నా. 2019లో టిడిపి ప్రతిపక్షంలో ఉండగా నన్ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు. రాష్ట్ర కమిటీ, 175 నియోజకవర్గాల్లో కమిటీలను వేసి టిఎన్ఎస్ఎఫ్ ను బలోపేతం చేశాను. ఆంధ్రావర్సిటీ విసి ప్రసాదరెడ్డి అక్రమాలపైన, ఉత్తరాంధ్ర వైసిపి భూకబ్జాలపై పోరాటం చేశా. జిఓ నెం.77కు వ్యతిరేకంగా నాటి సిఎం జగన్ కు వినతిపత్రం ఇచ్చేందుకే తాడేపల్లి వెళితే అక్రమకేసు బనాయించి 14రోజులు నర్సరావుపేట జైలులో పెట్టారు. విద్యార్థుల పక్షాన పోరాడుతున్న నేను కేసులను లెక్కచేయకుండా ముందుకు సాగాను.

### రాజకీయాల్లోకి రావడానికి ప్రేరణ ఎవరు?

యువనేత లోకేషన్న స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చాను. 2012లో తొలిసారి హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో ఆయనను కలిశాను. ఆయన ఆలోచన విధానం, నమ్ముకున్న వారికోసం ఎందాకైనా వెళ్లే మనస్థత్వం, కష్టపడిన వారిని గుర్తించే తీరుతో రాజకీయాలవైపు ఆకర్షితుడనయ్యాను. పార్టీలో కష్టపడిన వారిని గుర్తిస్తారనడానికి నేనే ఉదాహరణ. ఎటువంటి రాజకీయ నేపథ్యంలేని నన్ను అత్యంత కీలకమైన విఎంఆర్ డిఎ చైర్మన్ ను చేశారు.

### యువగళంలో మీ అనుభవాలు ఏమిటి?

జగన్ అరాచకపాలనపై గళమెత్తేందుకు లోకేషన్న పాదయాత్ర చేయాలని నిర్ణయించినపుడు ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నా. రవినాయుడుతో కలిసి వాలంటీర్ల టీమ్ ను కోఆర్డినేట్ చేయడంతోపాటు మరికొన్ని బాధ్యతలు అప్పగించారు. ఇది నా జీవితం మరపురాని ఘట్టం. 226 రోజుల యువగళం పాదయాత్రలో లోకేషన్నను చూసి ఎన్నో నేర్చుకున్నాను. యువగళం యాత్ర సందర్భంగా లోకేషన్న లక్షలాదిమంది ప్రజలు, యువత,మహిళలు, విద్యార్థులను క్షేత్రస్థాయిలో కలిసి ఓపిగ్గా సమస్యలు విన్న తీరు నన్ను బాగా ఆకట్టుకుంది. పాదయాత్రను అడ్డుకోవాలన్న కుట్రతో జిఓ నెం.1ని తెచ్చి కనీసం లోకేషన్న నిలబడేందుకు స్టూల్ కూడా లేకుండా లాక్కున్నపుడు చలించిపోయాను. ప్రజలకోసం ఆయన పడుతున్న తపన చూసి ఆయన కోసం ఎందాకైనా వెళ్లాలని నిర్ణయించుకున్నా. యువగళాన్ని ఎలాగైనా అడ్డుకోవాలన్న కుట్రతో భీమవరంలో వైసిపి మూకలు యాత్రపై సోడాబాటిళ్లు విసిరి తిరిగి మా వాలంటీర్లపైనే తప్పుడు కేసులు పెట్టారు. 5కోట్లమంది ప్రజల కోసం పాదయాత్ర చేస్తున్న లోకేషన్న సంకల్పం ముందు వారి కుట్రలన్నీ పటాపంచలయ్యాయి. యువగళం యాత్ర సూపర్ డూపర్ హిట్ అయింది. రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించడంలో కీలకపాత్ర వహించిన యువగళంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉంది.

## లీడర్ వాయిస్

### వైసిపి పాలనలో రాష్ట్రంలో పరిస్థితి ఏమిటి?

జగన్మోహన్ రెడ్డి జమానా రాక్షసపాలనను తలపించింది. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే హక్కుగానీ, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రశ్నించినవారు బయట తిరిగే పరిస్థితిగానీ ఆనాడు లేదు. ప్రతిపక్ష నాయకులకు భద్రత లేదు. ప్రభుత్వ అక్రమాలపై నేను ప్రశ్నించినందుకు నా ఆచూకీ చెప్పమని మా అమ్మను వేధించారు. నా గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు పెట్టారు. అయిదేళ్ల నియంత పాలనపై ప్రజలు విసిగిపోయి చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 94శాతం సీట్లతో కూటమి అభ్యర్థులను గెలిపించారు. కరోనా సమయంలో జగన్ ప్రభుత్వం ఏకపక్షంగా టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. తల్లిదండ్రులు, విద్యార్థులకు లోకేషన్న ధైర్యం చెప్పి ప్రభుత్వంపై పోరాడారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో జగన్ ప్రభుత్వం తలొగ్గక తప్పలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్ పాలనలో ఏపి చరిత్రలో చీకటి అధ్యాయం.

### కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి ఎలా ఉంది?

జగన్ పాలనలో జనం భయాన్ని చూశారు. చంద్రబాబు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో అభివృద్ధిని చూస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్దల బండిలా ముందుకు నడిపిస్తున్నారు. ఇదివరకెన్నడూ లేనివిధంగా కూటమి పాలనలో ఉత్తరాంధ్ర వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి గ్లోబల్ సంస్థలు భారీ పెట్టుబడులు పెట్టబోతున్నాయి. లోకేషన్న చొరవతో విశాఖపట్నం అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెందుతోంది. ఉత్తరాంధ్రలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధిని చూడలేక వైసిపినేతలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు చావుదెబ్బ కొట్టినప్పటికీ వారికి బుద్ధిరాలేదు. అయితే వారి తప్పుడు ప్రచారాన్ని జనం నమ్మే పరిస్థితుల్లో లేరు.

### విఎంఆర్ డిఎ చైర్మన్‌గా ఏం సాధించారు?

ముందుగా నాపై నమ్మకంతో అత్యంత కీలకమైన విఎంఆర్ డిఎ బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు నాయుడు, లోకేషన్నకు నేను జీవితాంతం రుణపడి ఉంటాను. ఏడాదిలో రూ.175కోట్లతో 7 మాస్టర్ ప్లాన్ రోడ్లకు శ్రీకారం చుట్టాం. లోకేషన్న స్ఫూర్తితో దేశంలోనే తొలిసారిగా రూ.4కోట్లతో యువగళం యాంటీ డ్రగ్ థీమ్ పార్కును ప్రారంభించాం. దేశంలోనే అతిపెద్ద గ్లాస్ బ్రిడ్జిని రూ.7కోట్లతో నిర్మించాం. మధ్యతరగతి ప్రజలకోసం రూ.18కోట్లతో రెండు కన్వెన్షన్ సెంటర్లు నిర్మించాం. రూ.90కోట్లతో వర్చువల్ రియాలటీ సెంటర్ ను పిపిపి పద్ధతిలో చేపట్టాం. అనకాపల్లిలో రూ.5.5కోట్లతో సిటీ లెవల్ పార్కును అభివృద్ధి చేశాం. విఎంఆర్ డిఎ పరిధిలో రూ.80కోట్లతో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఉత్తరాంధ్రకే తలమానికంగా విశాఖ నగరంలో రూ.80కోట్లతో నౌక ఆకృతిలో ఐకానిక్ కమర్షియల్ భవనాన్ని నిర్మించాం. ప్రజాభీష్టానికి అనుగుణంగా 2041 మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం. హెల్త్ ఎరీనా, ఉడాపార్కు, సెంట్రల్ పార్కులను అభివృద్ధి చేశాం. అంతర్జాతీయ ప్రమాణాలతో 3కోట్లతో స్కేట్ బోట్ ను నిర్మించాం. కాకాని నగర్, నావల్ యార్డు డిపో వద్ద రూ.13కోట్లతో అండర్ వేస్ నిర్మాణం చేపట్టాం. విఎంఆర్ డిఎ పరిధిలోని ఎంపిలు, ఎమ్మెల్యేల సహకారంతోనే కేవలం ఏడాదిలో ఇదంతా చేయగలిగా. చేయాల్సింది ఇంకా చాలా ఉంది. చంద్రబాబు గారు, లోకేషన్న ఆశయాలకు అనుగుణంగా విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తా.







# అద్భుతం.. ఉద్భవ్-2025

- గిరిజన ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం: మంత్రి డోలా
- భిన్నత్వమే భారత్ ఏకత్వం అనేలా..: మంత్రి గుమ్మిడి
- అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు: మంత్రి దుర్గేష్
- కేఎల్ వర్శిటీలో 3 రోజులపాటు నిర్వహణ
- దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల నుండి హాజరైన విద్యార్థులు
- వేడుకలలో భాగంగా సంప్రదాయ నాటిక, నృత్య, సంగీత పోటీలు
- 49 విభాగాలకు సంబంధించి పోటీల ఫలితాలు వెల్లడి
- విజేతలకు బహుమతీ ప్రధానం



గుంటూరు (చైతన్య రథం): గిరిజన విద్యార్థుల కళా నైపుణ్యాలను, ప్రతిభను వెలికితీసి దేశవ్యాప్తంగా చాటిచెప్పాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ మరియు సంస్కృతీ కళా ఉత్సవం ఉద్భవ్-2025 ముగింపు వేడుకలను విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో కృష్ణ జింక ప్రధాన వేదికపై శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, గిరిజన సంక్షేమ, మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి డోలా మాట్లాడుతూ ... ఉద్భవ్-2025కు ఏపీ ఆతిథ్యమివ్వడం గర్వంగా ఉందన్నారు. 22 రాష్ట్రాల నుండి విద్యార్థులు హాజరవడం జాతీయ సమగ్రత, ఐక్యతకు నిదర్శనమన్నారు. దేశంలోని వైవిధ్యభరితమైన సంస్కృతి, సంప్రదాయాలు, అభిప్రాయాలు, ఆలోచనలు.. ఒకరికొకరు పరస్పరం పంచుకోవడానికి ఉద్భవ్-2025 ఒక వేదికగా అభివర్ణించారు. అన్ని రంగాల్లో వేగంగా పరిగెడుతున్న భారత్‌లో ఇలాంటి వేడుకలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా పేర్కొన్నారు. భారత్ మాదిరిగానే ఏపీ సైతం వేగంగా అభివృద్ధి సాధిస్తోందని అంటూ.. ఇందులో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గిన్నీస్ బుక్‌లో నమోదయ్యే రీతిలో నిర్వహించమని, అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. 35 ఈవెంట్‌లలో 1500 విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు అద్భుతమని అంటూ.. గెలుపు, పథకాలతో సంబంధం లేకుండా వేడుకల కరతాళ ధ్వనులను విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య, మంచి బోధన మరియు సమాన అవకాశాలను కల్పిస్తే వారు చరిత్రను సృష్టించగలరని నిరూపించారన్నారు. యువ భారతం మీకోసం ఎదురుచూస్తుందని అంటూ.. కార్యక్రమంలో తాను భాగం కావడం సంతోషంగా ఉందని మంత్రి డోలా పేర్కొన్నారు.



గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ.. "వేరు వేరు ప్రాంతాలు, భాషలు, సంస్కృతులున్నా.. మనందరం భారతీయులమే. మనం ఆదివాసీలమేనన్న భావనతో ఐకమత్యంగా విద్యార్థులు పాల్గొనడం అభినందనీయం. అనేక రంగాల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ అసాధారణం. ఏపీనుండి వచ్చిన విద్యార్థుల్లో కొందరు 108సార్లు సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నిలిచిన విశాఖ యోగా చాంపియన్స్ ప్రశంసనీయం" అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన అరకు కాఫీని పండిస్తున్న గిరిజన రైతుల కృషిని గుర్తించి.. కాఫీని దేశ విదేశాల్లో ప్రమోట్ చేస్తున్న సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల కృషి అభినందనీయమన్నారు. గిరిజన కళా సంపద, సంప్రదాయాలు, ప్రతిభను ప్రతిబింబించే నాటికలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయని తెలిపారు. చదువుతో పాటు కళలు, క్రీడల్లోనూ గిరిజన విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గిరిజన శాఖ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, ముఖ్యంగా దేశవ్యాప్తంగా 405 గిరిజన స్కూళ్ల నుండి పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... "దేశవ్యాప్తంగా విద్యార్థులు తరలివచ్చి ప్రతిభ చూపడం అసాధారణ విషయం. ఇటువంటి జాతీయస్థాయి కార్యక్రమానికి ఏపీ వేదిక కావడం గర్వించే విషయం. సరైన సదుపాయాలులేని చోటు నుంచి సమగ్ర అభివృద్ధి సాధించడం సామాన్య విషయం కాదు. అడవిలో పుట్టిపెరిగిన వారు సైతం అత్యున్నత శిఖరాలు అధిరోహించాలి. ఉద్భవ్-2025ను ఏపీలో విజయవంతంగా నిర్వహించడం సంతోషంగా ఉంది. ఇదొక అద్భుతమైన కార్యక్రమం. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కల్యాణ్ దిశానిర్దేశంలో ఇలాంటి గొప్పవేడుక విజయవంతంగా జరుపుకోవడం గర్వించదగ్గ అంశం. దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన కళలను ఒకే వేదికపై చూడటానికి రెండు కళ్లు సరిపోలేదు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు ఏపీ ఎప్పుడూ ముందుంటుంది" అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మల్లికార్జున్ నాయక్, ఎన్ఈఎస్‌టీఎస్ జాయింట్ కమిషనర్ బిపిన్ చంద్ర రాటురి, ఏపీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి గౌతమీ తదితరులు ఉద్భవ్ -2025 ప్రాముఖ్యత, ఉత్సవం సాగిన తీరును వివరిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంపచోడవరం ఐటిడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరన్ రాజ్, కేఎల్ యూనివర్సిటీ వీసీ వెంకట్రామన్, ఎస్టీ కమిషన్ సభ్యులు మల్లేశ్వరరావు, కాకి లక్ష్మి, జిసిసి నెంబర్ కన్నమరాజు, టీడీపీ ఎస్టీ సెల్ చైర్మన్ ఎం ధారునాయక్, అధికార్లు పాల్గొన్నారు.





# భళా అనిపించిన ఉద్భవ్-2025

- సంప్రదాయ నాటిక, నృత్య, సంగీత పోటీలతో ఆకట్టుకున్న విద్యార్థులు
- పోటీల ఫలితాలు వెల్లడించి.. విజేతలకు బహుమతుల ప్రదానం





గుంటూరు (చైతన్య రథం): గిరిజన విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటిచెప్పాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరవ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ మరియు సంస్కృతీ కళా ఉత్సవం ఉద్భవ్-2025లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి భళా అనిపించారు. చివరిరోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. కృష్ణ జింక ప్రధాన వేదికపై ఉదయం సీనియర్ గ్రూపు విభాగంలో జానపద, సాంప్రదాయ, గిరిజన నృత్య పోటీలు జరిగాయి. దేశం నలుమూలల నుండి హాజరైన విద్యార్థులు వారి రాష్ట్రాల సంప్రదాయ, ఆచార వ్యవహారాలను తెలియజేస్తూ ప్రదర్శనలిచ్చారు. కేరళ నుండి ఎన్నవనట్ కళారూపాన్ని ప్రదర్శించారు. ఇది ప్రధానంగా అంత్యక్రియలు, వ్యవసాయ కార్యక్రమాలు, వేటవంటి సందర్భాలలో ప్రదర్శిస్తారని విద్యార్థులు తెలిపారు.

బీహార్ నుండి మహిళా విద్యార్థులు ఝుమ్మర్ అనే నృత్యాన్ని ప్రదర్శించారు. ప్రతి సంవత్సరం దీపావళి సందర్భంగా ఆ ప్రాంత గిరిజన ప్రజలు ప్రదర్శిస్తారని, ఈ నృత్యం సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గుజరాత్ నుంచి గిరిజన నృత్యం మాల్దాను ప్రదర్శించగా, ఏపీనుండి తెలుగు మాండలికంలో గిరిజన వారసత్వం మరియు సంచార స్ఫూర్తిని గర్వంగా నొక్కి చెప్పే శక్తివంతమైన లంబాడీ బంజారా గిరిజన జానపద పాటకు నృత్య ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు. తెలంగాణ నుంచి సాంప్రదాయ లంబాడీ జానపద పాట శక్తివంతమైన బీట్స్ వేదికను నింపగా, నృత్యకారులు అందమైన ఫుట్‌వర్క్, రంగురంగుల దుస్తులు మరియు వారి వారసత్వ స్ఫూర్తిని జీవితానికి తీసుకువచ్చే ప్రకాశవంతమైన వ్యక్తీకరణలతో అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు. ఉత్తరాఖండ్ నుండి విద్యార్థులు ఘూన్సీ మాదల్యా (ఘూనా అడవి) అనే నేపాల్ తేరల్‌కు చెందిన



సాంప్రదాయ తారు గిరిజన పాట ప్రదర్శించారు. జమ్ము కాశ్మీర్ నుండి సామాజిక సమానత్వంలో విద్య యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై ఈఎంఆర్ఎస్ గురెజ్ విద్యార్థులు ఇచ్చిన ఆంగ్ల ప్రసంగం, సమాజంలో సమానత్వాన్ని పెంచడానికి విద్య యొక్క పాత్రను వివరించారు. త్రిపుర నుండి వారి పురాతన జాతి సమూహాలలో ఒకటైన రియాంగ్ గిరిజన సమాజం నుండి ఉద్భవించిన హొజాగిరి నృత్యాన్ని ప్రదర్శించారు. మిజోరాం నుండి ప్రాంతీయ గిరిజన నృత్యాన్ని విద్యార్థులు సాంప్రదాయ మిజో దుస్తులు మరియు అలంకరణతో ప్రదర్శించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఒడిషా నుండి కోరాపుటియా, సంబల్‌పురి మరియు ఒడియా సాంస్కృతిక వ్యక్తీకరణల యొక్క గొప్ప సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. అదే విధంగా చత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు కూడా అత్యుత్తమ ప్రదర్శనలను ఇచ్చారు. ఇవే కాకుండా జూనియర్ గ్రూపు విభాగంలో నాటక పోటీలను నిర్వహించడం జరిగింది.

# ఉద్భవ్-2025 ఛాంప్ తెలంగాణ

- 49 ఈవెంట్లలో ప్రతిభ చూపిన 1588మంది విద్యార్థులు
- 300 మందిని వరించిన పసిడి, వెండి, కాంస్య పతకాలు
- 11 పసిడి పతకాలు సహా 28 మెడల్స్ సాధించిన తెలంగాణ
- 3 పసిడి పతకాలతోపాటు మొత్తం 12 మెడల్స్ ఏపీ కైవసం
- రెండు, మూడు స్థానాల్లో నిలిచిన ఝార్ఖండ్, ఒడిశా
- నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో హిమాచల్, సిక్కిం, గుజరాత్
- ఏడోస్థానం ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కైవసం
- కేరింతలు, ఆనందోత్సవాల మధ్య బహుమతుల అందచేత

గుంటూరు (చైతన్య రథం): తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఈఎంఆర్ఎస్ సాంస్కృతిక, సాహిత్య, కళా ఉత్సవ్ ఉద్భవ్ -2025 బహుమతి ప్రధానోత్సవ వేడుకలు విద్యార్థుల కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ఉత్సాహంగా సాగాయి. పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్, సాంఘిక సంక్షేమ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ మల్లికార్జున్ నాయక్, డైరెక్టర్ భార్గవి, ఎన్ఈటీఎస్ జాయింట్ కమిషనర్ బిపిన్ చంద్ర రాటురి, రాష్ట్ర గిరిజన గురుకుల విద్యాసంస్థల సొసైటీ గౌతమి 47 విభాగాల్లో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. గిరిజనుల పల్లె బతుకును స్పృశిస్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని ఉద్భవ్ వేడుకలు ప్రపంచానికి చాటింది. గిరిపుత్రుల జీవన వైవిధ్యం ప్రతీ గుండెను తాకింది. తొలిసారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యమిస్తోన్న ఉద్భవ్-2025 వేడుకల సంబరాలతో మూడు రోజుల పండుగ విజయవంతంగా ముగిసింది. గిరిజన చిన్నారులకు జాతీయస్థాయిలో నిర్వహించిన ఉద్భవ్-2025 సాంస్కృతిక పోటీలలో బాలబాలికలు మెరిశారు. మొత్తం 1558మంది పోటీలలో పాల్గొనగా.. వారిలో 300మంది చిన్నారులు మెరుగ్గా రాణించి పసిడి, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ 11 బంగారు పతకాలు సహా 10 రజతాలు, 7 కాంస్యాలను సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఆతిథ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడు పసిడి, ఐదు వెండి, నాలుగు కాంస్యాలతో ఏడోస్థానంలో నిలిచింది.

## రెండు, మూడు స్థానాల్లో నిలిచిన ఝార్ఖండ్, ఒడిశా

ఉద్భవ్-2025లో నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో ఐదు పసిడి పతకాలతో ఝార?ండ్ రెండో స్థానం కైవసం చేసుకుంది. నాలుగు బంగారు పతకాలను సాధించి ఒడిశా రాష్ట్రం మూడో స్థానం దక్కించుకుంది. అయితే మొత్తం పతకాలు లెక్కేస్తే ఝార?ండ్ కన్నా ఒడిశా ఎక్కువ మెడల్స్ సాధించింది. ఝార?ండ్ కు మొత్తం 14 మెడల్స్ రాగా.. ఒడిశాను 19 మెడల్స్ వరించాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ (14), సిక్కిం (10), గుజరాత్ (15) పతకాలను సాధించి తర్వాత స్థానాల్లో నిలిచాయి.

## పాల్గొన్న ప్రతి గిరిజన బిడ్డ విజేతే!

గుజరాత్‌లో ప్రజాదరణ పొందిన గర్బా డాన్స్, హిమాచల్‌ప్రదేశ్ సాంస్కృతిక వారసత్వంలో ముఖ్యమైన కినారి నృత్యం, అరుణాచల్‌ప్రదేశ్‌లో ఆది తెగలు ప్రదర్శించే పోనుంగ్ డాన్స్, ఆంగ్లంలో, హిందీలో వక్తృత్వ పోటీలు, బహిరంగ చర్చ, స్పెల్ బీ పోటీలు, జానపద గేయాల గాత్ర పోటీలు, సంగీత వాయిద్యాల కచేరి పోటీలు, నృత్యం, సంగీత, దృశ్య కళల ద్వారా సాంప్రదాయ కథనాల వక్త పోటీలు, థియేటర్ మిమిక్రీ, క్లాసికల్-సెమి క్లాసికల్ సంగీత గాత్ర కచేరి, ఆశు కవిత్వం, హార్మోనియం, డోలక్, తబలా వాయిద్యాలు, స్తోత్రాలు, భజనలు, స్తుతులవంటి పోటీలలో  ఇలా అనేక విభాగాల్లో వస్త్రధారణ సహా ప్రతిభ చూపించి ఈఎంఆర్ఎస్ విద్యార్థులు అందరి మనసులు గెలిచారు. మనసులు కదిలించే  నాటికలు.. మమతానుబంధాలను పంచే ప్రదర్శనలు.. భాషలు వేరైనా భావం ఒక్కటేనని చాటేవిధంగా పోటీలలో పాల్గొన్న ప్రతి చిన్నారి విజేతగా నిలిచారు.



# విద్యార్థులే.. భారత్‌కు అసలు బలం

- తల్లిదండ్రులు, టీచర్ల మధ్య నిరంతర సమన్వయం అవసరం
- కేరళ తరహా విద్యావిధానం అమలు అవసరం
- లోకేష్ చొరవతో చేపట్టిన మెగా పీటీఎం మంచి ఫలితాలిస్తాయి
- జెన్ జీ కాలంలో విభిన్న రంగాల్లో సృజన అందరికీ అవసరం
- చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూల్ పీటీఎంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంలో హాజరై.. విద్యార్థులు నిర్వహించిన సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌తోపాటు తరగతి గదులను, లైబ్రరీని పరిశీలిస్తున్న దృశ్యం

చిలకలూరిపేట (చైతన్య రథం): 'తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సుహృద్భావ సంబంధాలుండాలి. వారి మధ్య ఎంతటి మంచి వాతావరణం ఉంటే పిల్లల్లోనూ అట్లాంటి పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అవసరం. మీ వ్యక్తిత్వం లేదా చదువు విషయాల్లో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్ గా తీసుకోవల్సిన అవసరం లేదు. అవి మనం ఆకాశమంత ఎదిగిన తర్వాత గురువు ఆశీర్వాదాలుగా గుర్తుండిపోతాయ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పాఠశాలల్లోని విషయాలను కూడా రాజకీయం చేసేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారని, ఇటీవల పిఠాపురంలో జరిగిన చిన్న సంఘటనకు రాజకీయ రంగు పులిమి చిన్నారులను దానిలోకి లాగే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ఇలాంటి వారిపట్ల పెద్దలు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేలాది ఎకరాలను కొల్లగొట్టే ఘనులు ఉన్న సమాజంలో పిల్లలకు ఆడుకోవడానికి పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో భాగంగా చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూలులో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "నేటి రోజుల్లో విభిన్న సృజన అనేది ప్రతి విద్యార్థికి అవసరం. గురువులు కూడా కేవలం విద్యార్థులను జీతగాళ్లుగా తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, దేశానికి పనికొచ్చేలా తీర్చిదిద్దాలి. పిల్లల్లోని సృజనను గుర్తించి వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి. కేరళ తరహాలో విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతరం సమన్వయం చేసుకునేలా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.

ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా పీటీఎం విద్యార్థుల భవిష్యత్తుమీద అందరికీ అవగాహన ఏర్పడుతుందన్నారు. విద్యార్థి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. వాటిని ఎలా ఉపయోగించుకోవాలి.. ఎలా అధిగమించాలో ఇటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలుస్తుంది. దీనివల్ల మంచి ఫలితాలు వస్తాయి. గురువును దైవంగా భావించే సంస్కృతి మనది. గురువులు కేవలం పాఠాలే కాదు జీవితాలు చెబుతారు. వారి మార్గదర్శకంలో మనం ఎంతో ఎదుగుతాం. నాకు చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన దేశభక్తి పాఠాలు, గొప్ప నాయకుల చరిత్రలు నన్ను ఎంతో ఆలోచింపజేశాయి. ఈనాడు మీ ముందు ఇలా ఉన్నానంటే గురువులు చెప్పిన పాఠాలే ప్రధాన కారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.




**లైబ్రరీ నిండుగా పుస్తకాలు -25 కంప్యూటర్లు అందిస్తాను**

ఇప్పుడు కూడా శారద పాఠశాలకు సందర్శించినపుడు గ్రంథాలయంలో తగినన్ని పుస్తకాలు లేవని అర్థమైంది. పాఠశాలకు విభిన్నమైన పుస్తకాలతోపాటు వాటిని భద్రపరుచుకునేందుకు బీరువాలను అందజేస్తాను. ఇక్కడ లైబ్రరీ నిండుగా తెలుగు, ఇంగ్లీష్, హిందీ పుస్తకాలు ఇస్తాను. అలాగే 25 కంప్యూటర్లను పాఠశాలకు ఇస్తాను. ఆట స్థలం కోసం అధికారులు స్థలం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలి.

**మార్కుల కోసం కాదు... భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదవండి**

జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే వినూత్నమైన ఆలోచనలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదవాలి. తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో పుట్టిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ఎదిగారు. నేడు భారతదేశ రక్షణ క్షిపణి వ్యవస్థకు ఒక మూలస్తంభంగా మారారు. ఆయన చదువుకున్నది ఇంగ్లీష్ మీడియంలో కాదు... తమిళ మీడియంలో. మార్కులు కోసం కాకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదివితే ఇలాంటివి అద్భుతాలు సాధించవచ్చు.

**పిల్లలను బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దండి**

ఉపాధ్యాయులకు కూడా నా విన్నపం... దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలి. రేపటి సమాజం కోసం వారిని తయారు చేయాలి. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల చరిత్ర గురించి మా సోషల్ టీచర్ చెప్పిన పాఠాలు... నా గుండెల్లోకి బలంగా వెళ్లాయి. ఆ పాఠాలే నాలో సామాజిక బాధ్యతను పెంచాయి. ఈ రోజు సమాజానికి ఇంత చేయగలుగుతున్నాం అంటే దానికి ఆనాడు పడిన బీజమే కారణం అని పవన్ పేర్కొన్నారు. సమావేశంలో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర క్రిస్టినా, ఏపీ ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ బాషా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రత్నజ్యోతి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ విద్యార్థులతో మమేకమయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిశీలించారు. స్కూల్ లైబ్రరీని పరిశీలించి విద్యార్థులకు అందుబాటులో ఉంచిన పుస్తకాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలు, హ్యాండీక్రాఫ్ట్ చూసి మురిసిపోయారు. ఆటల్లో ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి బెంచ్‌మీద కూర్చొని వారితో కాసేపు ముచ్చటించారు. కూటమి ప్రభుత్వం ప్రయోగాత్మకంగా తీసుకొచ్చిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును విద్యా శాఖ అధికారులు పవన్ కళ్యాణ్‌కు చూపించారు. విద్యాభివృద్ధి, సామాజిక నైపుణ్యాలు, భావోద్వేగ సమతుల్యత, మేధో సామర్థ్యాలు, సైన్స్ ప్రయోగాల పరిస్థితి, ఆటల్లో రాణింపు తదితర కోణాల్లో పిల్లల సమగ్ర వికాసానికి సంబంధించిన అంశాలను ఇందులో నమోదు చేస్తున్నట్టు వివరించారు. పవన్ కళ్యాణ్ ప్రతి విద్యార్థి దగ్గరకు వెళ్లి వాళ్ల రిపోర్టు పరిశీలించి అభినందించారు.

# బంగారు భవితకు కూటమి బాటలు

## - మెగా పీటీఎం 3.0లో మంత్రి మండిపల్లి



రాయచోటి (చైతన్య రథం): విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తోందని క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా మల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం నిర్వహించిన మెగా పీటీఎం 3.0కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రతి పాఠశాలలో పేరెంట్స్ -టీచర్స్ ఆత్మీయ సమావేశం జరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా పోషక ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోన్న విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తమ పిల్లల విద్యా సామర్థ్యాలను తెలుసుకొనేందుకు తల్లిదండ్రులు పెద్దఎత్తున రావడం సంతోషించదగ్గ విషయంగా అభివర్ణించారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారని.. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకొని దానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన సాగాలన్నారు. "పిల్లలు మట్టిలో మాణిక్యాలు. సరైన గైడెన్స్ ఉంటే ఏదైనా సాధించగలరు. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచి అందిస్తున్నాం. చాగంటి కోటేశ్వరరావు చెప్పిన ప్రవచనాలను ద్వారా విద్యార్థులకు విలువలు తెలియ జేస్తున్నాం. విలువలతో కూడిన విద్య అందించే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోంది. శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పని చేస్తున్నారు. ప్రభుత్వం టీచర్ల నియామకం ద్వారా చక్కటి చదువును అందిస్తున్నాం.

గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన విద్యావ్యవస్థలో విద్యాభివృద్ధికి అవసరమైన సమూల సంస్కరణలను అమలుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా..

# ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై మంత్రి జనార్ధన్ రెడ్డి



అవుకు (చైతన్య రథం): కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రులను తీర్చిదిద్దాలనదే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతి ఇస్తోందన్నారు. ప్రభుత్వాస్పత్రులును పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఆస్పత్రి సిబ్బందిపై ఉందని మంత్రి సూచించారు. శుక్రవారం అవుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన రూ.28 లక్షల విలువైన వైద్య పరికరాలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. రూ.28 లక్షలతో ఎక్స్‌రే మెషీన్, సీఆర్ సిస్టమ్, ఫాక్స్ సిస్టమ్, 8 కంప్యూటర్లు, వాటర్ డిస్పెన్సరీలువంటి పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటికే అవుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తన సొంత నిధులు రూ.25 లక్షలతో అత్యాధునిక వైద్య పరికరాలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అందించారు. ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఈ సందర్భంగా వైద్యులకు మంత్రి సూచించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.

# పల్లెవాసుల ఆరోగ్యమే ప్రాధాన్యత

- అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్‌సెంటర్లు మంజూరు
- వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం
- ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి అడుగులు
- అనుసంధానానికే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్
- ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టీకరణ

అద్దంకి (చైతన్య రథం): గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఆరోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్‌తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు సంతమాగులూరు లో రూ.1.66 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగులూరు సచివాలయం -2ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. సంతమాగులూరుతో పాటు అద్దంకి, కొరిశపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని, వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. అదే విధంగా ఏల్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఏల్చూరులోనూ పీ.హెచ్.సీ నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు.

**డయాలసిస్, ఎయిడ్స్ రోగులకు అద్దంకిలోనే సేవలు....**

అడిగిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసిన సహచర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి గొట్టిపాటి, అద్దంకి పరిధిలో మంజూరు అయిన 38 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. సబ్ సెంటర్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవెన్యూ



అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సబ్ సెంటర్ల నిర్మాణానికి ముందుకు వచ్చే స్థల దాతల పేర్లను భవనాలకు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. అద్దంకి పరిధిలోని డయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా 5 పడకల డయాలసిస్ సెంటర్ తో పాటు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాన్ని కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తామని తెలిపారు. అద్దంకిలోని 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తామని మంత్రి చెప్పారు. ప్రజారోగ్యాన్ని వైసీపీ గాలికి వదిలేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు సచివాలయాన్ని కూడా సగం కట్టి వదిలేశారని, అదే విధంగా అత్యధిక ఆయకట్టు ఉన్న నాగార్జున సాగర్ అధికారులకు కూడా కనీసం కార్యాలయ భవనం లేకుండా చేశారని గత వైసీపీ ప్రభుత్వం పై ఆరోపణలు చేశారు.

**సీఎం, డీ.సీఎం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**

ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి ప్రజల కష్టాలు తీర్చేందుకు, ఇచ్చిన మాటకు కట్టుబడి అద్దంకికి ప్రత్యేక రెవిన్యూ డివిజన్ కేటాయించడమే కాకుండా, అద్దంకి నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు మరలా ప్రకాశం జిల్లాలో కలిపేందుకు తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుగు వెళ్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలకు ఏది అవసరమో దానిని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ కూడా అద్దంకి నియోజకవర్గానికి ఎంతో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీతో కూడా సత్య కుమార్ కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి, ఆ పరిచయాలతోనే వైద్య, ఆరోగ్య శాఖకు నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తున్నారని అభినందించారు.

**ఎలా చదువుతున్నారో తెలుసుకోవడానికే...**

విద్యార్థులు ఎలా చదువుతున్నారో, ఏ విధంగా స్కూల్ కు వస్తున్నారో తెలుసుకొని... వారిని అనుసంధానించడానికే మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి లోకేష్ ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టారని తెలిపారు. డిఎస్సీ ద్వారా 16,300 మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేయడమే కాకుండా ప్రతి ఏడాది ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. అద్దంకి పరిధిలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్ విద్యార్థులకూ దాతల సహాయంతో సైకిళ్లను ఉచితంగా అందించామన్నారు. సంతమాగులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంటినెంటల్ కాఫీ అధినేత రాజేంద్ర ప్రసాద్ ఆర్థిక సహాయంతో 350 సైకిళ్లను, అసిస్ట్ సేవా సంస్థ ద్వారా 150 సైకిళ్లను శుక్రవారం అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాలో పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేలా చర్యలు చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు ఎస్సీ హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన సౌకర్యాలు లేక మూత పడిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరలా దానిని ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పరకామణి దొంగలకు తాడేపల్లి దొంగల వత్తాసు

**ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్**

మంగళగిరి (చైతన్య రథం): మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బెంగళూరునుంచి వచ్చి మూడు గంటలపాటు పెట్టిన ప్రెస్‌మీట్, టీడీపీని విమర్శించడం కంటే హిందూ భక్తులను, ఆచారాలను కించపర్చడానికే పరిమితమైందని ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ దుయ్యబట్టారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నీలాయపాలెం మాట్లాడుతూ.. ముఖ్యంగా వెంకటేశ్వరస్వామిని, స్వామివారి భక్తులను ఉద్దేశించి జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కోట్లమంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ ధర్మానికి చెందిన విధానాలను చులకనగా మాట్లాడే హక్కు ఆయనకు లేదని, వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల ఆలయంలోని పరకామణి (స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించే చోటు)లో దొంగతనం చేసిన రవికుమార్‌ను జగన్ మోహన్‌రెడ్డి సమర్థించడంపై తీవ్రంగా ఆక్షేపించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బు తిరిగి ఇచ్చేస్తానన్నాడు కదా? వాడిని ఎందుకు పట్టుకున్నారని జగన్ ప్రశ్నించడమంటే, దేవుడి సొమ్ము దొంగిలించడం తప్పు కాదనే సంకేతం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకామణి చోరీ చాలా చిన్న విషయమని జగన్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. భక్తులు కొంగుబంగారం సమర్పించుకునే స్వామివారి హుండీ దోచుకోవడం చిన్న ఇష్యూనా? అని ప్రశ్నించారు. కేవలం కొన్ని డాలర్లు దొంగిలిస్తే, రవికుమార్ చేత రూ.14.5 కోట్లు విలువైన మూడు ప్లాట్లు టీటీడీకి రాయించి, కేసును మాఫీ చేయించడానికి వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి ఎవరు? అని నిలదీశారు. భక్తులను గురించి వెకిలిగా మాట్లాడటం దారుణమని విమర్శించారు. దొంగను సమర్థించడం, దొంగతనాన్ని మాఫీ చేయడం మరింత పెద్ద నేరమన్నారు. శ్రీవారి లడ్డూ పవిత్రతను కించపరుస్తూ పులివెందుల పర్యటనలో జగన్మోహన్‌రెడ్డి "అదేదో లడ్డూ అంట' అని వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీ కోసం కొనుగోలు చేసిన నెయ్యి కల్తీ స్కామ్‌ను జగన్ తన ఐదేళ్ల పాలనలో ఎవరూ ఫిర్యాదు చేయలేదని అబద్ధం చెప్పడంపై విమర్శించారు. 2019నుంచి 2024 వరకు నెయ్యి నాణ్యత, నిల్వ ఉండకపోవడం గురించి పత్రికల్లో, పోటు కార్మికుల నుంచి వందల ఫిర్యాదులు వచ్చినా, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి దృష్టికి రాలేదంటే ఎంత గొప్పగా బాధ్యతలు నిర్వర్తించారో అర్థం చేసుకోవచ్చని నీలాయపాలెం ఎద్దేవా చేశారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు విచారణ చేయమని ఆదేశించిందని, కూటమి ప్రభుత్వం కాదని గుర్తుచేశారు. బోలే బాబా డైరీవంటి కంపెనీలు సరఫరా చేసిన కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేసి విక్రయించారని, దీనిపై సీబీఐ రిపోర్టు కూడా ఉందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో నెయ్యి కోసం రూ.560 కోట్లు ఖర్చు పెడితే, అందులో రూ.254 కోట్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, ఇది రూ.350 కోట్ల స్కామ్ అని, దీంట్లో జగన్మోహన్‌రెడ్డి వాటా ఎంత? అని నిలదీశారు. జగన్ మోహన్‌రెడ్డికి హిందూ దేవుళ్లపై నమ్మకం లేకపోగా, కనీసం చట్టం మీద, కోర్టుల మీద కూడా గౌరవం లేదని స్పష్టమైందని, సుప్రీంకోర్టు, హైకోర్టులను కూడా ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగిన వ్యక్తికి తగదని నీలాయపాలెం హితోక్తి పలికారు. పరకామణి కేసులో హైకోర్టు సీఐడీ విచారణకు ఆదేశించినా, ఆ కోర్టునే దిక్కరిస్తున్నారని, అలాగే కల్తీ నెయ్యి విచారణకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సీబీఐ సిట్ ఏర్పాటు చేసింది. కోర్టు తీర్పులను కూడా జగన్మోహన్ రెడ్డి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్‌వంటి దర్యాప్తు సంస్థల అధికారులను ఉద్దేశించి "వాడు... వీడు" వంటి అగౌరవ పదజాలంతో మాట్లాడటం చంద్రబాబుని ఉద్దేశించి కూడా చిన్న, పెద్ద తేడా లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం.. జగన్ సంస్కారాన్ని తేటతెల్లం చేస్తోందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ,



సంయమనం కోల్పోయి ఇటువంటి భాషను ఉపయోగించడం తప్పని హితవు పలికారు. "మిమ్మల్నీ వెంకటేశ్వర స్వామి గుడికి ఆహ్వానిస్తున్నాం. ఆయన కృపకటాక్షాలు మీకు కలగాలని కోరుకుంటున్నాం. దయచేసి హిందూ దేవుళ్లను చులకనగా చూడటం మానండి. ఒక మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడిగా దేవుడి పవిత్రత, హిందు నమ్మకాలను ఎగతాళి చేయడం దుర్మార్గం. అందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలి" అని నీలాయపాలెం డిమాండ్ చేశారు.

# దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

- గత ఏడాది తల్లికి వందనం కింద రూ10 వేల కోట్లు అందచేశాం
- మెగా పీటీఎం.. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది
- రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధే కూటమి లక్ష్యం.
- నూజివీడులో మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం



ఏలూరు/నూజివీడు (చైతన్య రథం): నూజివీడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్ (బాలికలు) ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పీటీఎం 3.0 కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. మెగా పేరెంట్స్ –టీచర్స్, విద్యార్థినులుతో మమేకం అయ్యి విద్య, పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనపథకం, తదితర విద్యాపథకాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రూ 97.40 లక్షలతో (పియంయస్ హెచ్ఆర్ఐ) నిధులతో బాలికల గ్రంథాలయం,కెమిస్ట్రీ, సైన్స్, బయాలజికల్ ల్యాబ్లు, ప్లే గ్రౌండును, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తల్లితండ్రులు, టీచర్లు ఆత్మీయ సమావేశాలు పండుగ వాతావరణంలో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు.విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకే విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తు చేసేలా విద్యా రంగంలో విశేష సేవలందించిన వ్యక్తులు పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి, వాటిని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థిని, విద్యార్థులేనని అన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్రకీలకం అని, దేశానికి, రాష్ట్రానికి ఆస్తి విద్యార్థిని, విద్యార్థులదే అన్నారు. గత ఏడాది తల్లికి వందనం క్రింద 67.50 లక్షలు మంది విద్యార్థిని, విద్యార్థులకు రూ 10 వేల కోట్లు అందజేశామని అన్నారు. మెగా పేరెంట్స్ – టీచర్స్ సమావేశాలు విద్యార్థులు బంగారు భవిషత్తుకు పునాధి అన్నారు. గత సంవత్సరం లో తల్లితండ్రులు, టీచర్లు, విద్యార్థులు 2.28 కోట్ల మంది ఆత్మీయ సమావేశంలో పాల్గొని, గిన్నిస్ బుక్కులో రికార్డు నమోదు అయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే రాజకీయ నాయకులు ఫోటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశామన్నారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం, విద్యకు సంబంధించిన సమావేశాలు, జాబ్ మేళాలు తప్ప మరే ఇతర కార్యక్రమాలు నిర్వహించ వద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామని అన్నారు. రాజకీయ కార్యక్రమాలకు, రాజకీయాలకు మన పిల్లలను దూరంగా ఉంచాలని హితవు పలికారు. విద్యతోపాటు నైతిక విలువలూ ముఖ్యమేనని, ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్ళినా మీరు చదువుకున్న పాఠశాలను మర్చిపోవద్దని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాలు ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ, నైతిక విలువలు సంబంధించినవి మాత్రమే ఉపాధ్యాయులు చెప్పాలని , ఇతర పనులు చెప్పవద్దని సూచించారు. 01 నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర స్టూడెంటు కిట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో డియస్ సి ద్వారా ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదని, మన ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులు తగ్గట్టుగా విద్యా బోధనకు 16,347 టీచర్లను నియమించామని అన్నారు. మహిళలను గౌరవించడం చిన్నవయస్సు నుండే నేర్పించాలని అన్నారు. బాలికలను, మహిళలను చులకనగా చేసే పదాలు వాడకూడదని అన్నారు. ఎక్కడా కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, జిల్లాలో జీరో శాతం నమోదుకావాలని అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, డివైఇవో డా.పి.యస్.సుధాకర్, తహశీల్దారు జి. బద్రు, యంపిడివో సి.హెచ్. రాఘవేంద్ర నాథ్, పురపాలక సంఘం కమీషనరు కె.పీరయ్య, మండల విద్యాశాఖ అధికారి డి.వర ప్రసాదు, పురపాలక సంఘం వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, మండల వివిధ శాఖల అధికారులు, పట్టణ ప్రముఖులు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నేరుసు నాగులు, ప్రధానోపాధ్యాయులు బొమ్మిశెట్టి అనురాధ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు వారి తల్లితండ్రులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పేద విద్యార్థులకు అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్!

- పబ్లిక్ పరీక్షల ఫీజుకింద రూ.2,60,875 చెల్లింపు
- ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపశమనం



*ధర్మవరం (చైతన్య రథం): పేద విద్యార్థులపట్ల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఔదార్యాన్ని కనబరిచారు. తాను ప్రాతినిథ్యం వహించే సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2,087 మంది పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ఫీజును తానే స్వయంగా చెల్లించారు. ఒక్కొక్క విద్యార్థి రూ.125 చొప్పున ఫీజును విద్యా శాఖకు చెల్లించాలి. దీని ప్రకారం రూ.2,60,875 మొత్తాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా చెల్లించారు. వీటి వివరాలను జిల్లా విద్యా శాఖ అధికారి సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియచేస్తూ ఉత్తర్వులిచ్చారు. బత్తలపల్లి, దర్మవరం, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల్లోని 41 ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి 2,087 మంది పదోతరగతి చదువుతున్నారు త్వరలో పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల ఫీజును వారికి ప్రోత్సాహకరంగా, ప్రేరణగా ఉండేందుకు మంత్రి చిరు ప్రయత్నం చేశారని సన్నిహితులు తెలిపారు. లబ్ధిపొందిన వారిలో 1,096మంది బాలికలున్నారు. మంత్రి చొరవను నియోజకవర్గవాసులు స్వాగతిస్తున్నారు.*

## నరసరావుపేట ప్రభుత్వ వైద్యుడి సస్పెన్షన్

**విధుల్లో నిర్లక్ష్యమే కారణం.. సీఎం ఆదేశాల మేరకు చర్యలు**

*అమరావతి (చైతన్య రథం): విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించిన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి నారాయణ స్వామిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.*

*గత నెల 26న నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళకు ట్యూబెక్టమీ ఆపరేషన్ నిర్వహించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ జరిపిన అనంతరం ప్రభుత్వం ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆపరేషన్ చేసి మహిళ శరీరంలో తీవ్ర నిర్లక్ష్యంతో సర్జికల్ బ్లేడ్‌ను వదిలేసినట్టు తరువాత జరిపిన వైద్య పరీక్షల ద్వారా వెలుగు చూసింది. ఆపరేషన్ చేసిన డాక్టర్ నారాయణ స్వామి తన విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ప్రాథమిక విచారణ నివేదిక పేర్కొంది. ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి.నారాయణ స్వామిని సస్పెండ్ చేస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.*

# ప్రపంచంతో పోటీ పడాలి

**మెగా పీటీఎం 3.0లో మంత్రి నాదెండ్ల పిలుపు - చిన్నారులతో కలసి మంత్రి మధ్యాహ్న భోజనం**



అంగలకుదురు (గుంటూరు జిల్లా) (చైతన్య రథం): ప్రపంచంతో పోటీ పడాలని విద్యార్థులకు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0) జరిగింది. కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందించారు. టెక్నాలజీని ఉన్నతికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మీ చుట్టుప్రక్కల వాతావరణాన్ని గమనించండి... సమాజానికి ఉపయోగపడే అంశాలను స్వీకరించాలన్నారు. గ్రామానికి ఏ విధంగా ఉపయోగపడగలమో ఆలోచించాలని సూచించారు. ఇందుకు సమాజం బాధ్యత తీసుకోవాలన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలలో చక్కటి వసతులు

ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చదివిస్తున్న ఉపాధ్యాయునిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఆత్మవిశ్వాసంతో సభలో మాట్లాడిన చిన్నారులను ప్రశంసించారు. ఒక విద్యార్థి సి.ఇ.ఓ కావాలి అనుకోవడంను అభినందించారు. పేదలకు సహకరించుటకు, విద్యార్థుల చదువుకు సహకరించుటకు సి.ఇ.ఓ కావాలని నిర్ణయించుకోవడం విద్యార్థి ముందు చూపును అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని కోరారు. నెస్లీ కంపెనీ 20 బయో టాయిలెట్స్ ఇవ్వడాన్ని అభినందిస్తూ దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తుందన్నారు. సమాజంలో పారిశుధ్యం అవసరం అని, సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు. ఎవరు చదువుకు దూరం కాకూడదని ప్రభుత్వ ఆదాయం అన్నారు. రాష్ట్రంలో రూ.46 వేల కోట్లు విద్య కోసం ఖర్చు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ వచ్చిందని, ఇపుడు అనుకునే ఉద్యోగాలు తరువాత ఉండకపోవచ్చని, ఇతర రకాల ఉద్యోగాలు ఉండవచ్చు అని తెలిపారు. తరువాత చూస్తాం అనుకోకూడదని, భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలను ఇప్పుడే అంచనా వేయాలని సూచించారు. ఇప్పటి నుండే లక్ష్యం ఉండాలని, ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు.

భారతీయులు గణితం, సైన్స్ లలో అందెవేసిన చేయి అని అందుకే ప్రపంచంలో ప్రముఖ పెద్ద కంపెనీలకు సి.ఇ.ఓలుగా రాణిస్తున్నారని చెప్పారు. ఎదగాలని ఆలోచన చిన్న తనంలోనే ఉండాలని సూచించారు. వినూత్న ఆలోచనలు దిశగా ఆలోచించాలని చెప్పారు. విద్యలో కూడా డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ వస్తుందని మంత్రి చెప్పారు. ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలలో చదవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలని పేర్కొంటూ ఉపాధ్యాయుడు లేనిదే ప్రపంచం లేదు.. విలువలు లేవు అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు.

చిన్నారులు డ్రగ్స్ కు, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, పోలీస్ ఫోన్ నంబర్ల వంటి కనీస సమాచారం కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకంకు 3 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంకు రైతాంగం ధాన్యంను అందించుటకు ముందుకు వచ్చిన రైతాంగానికి అభినందించారు. అంగలకుదురు ప్రాంత అభివృద్ధికి అందరూ సమష్టి కృషి అవసరం అన్నారు.

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 1049 పాఠశాలలుతో సహా, జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. చిన్నారుల చదువు, భావోద్వేగాలు, ఇతర అంశాల్లో రాణింపు వంటి అంశాలతో కూడిన సంపూర్ణ ప్రగతి నివేదికను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక యాప్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, మార్షల్ ఆర్ట్స్, ఎక్స్పోజర్ విసిట్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. విద్యార్థులకు భవిష్యత్తు లక్ష్యాలను తెలియజేయాలని అన్నారు. చిన్నారులకు పాఠ్యాంశాలతో పాటు ఇతర పుస్తకాలు చదవాలని కోరారు. బాల్య వివాహాలు వద్దని, ఉన్నత స్థాయికి చేరడమే లక్ష్యమని సూచించారు.

# బెత్తం దెబ్బలే తీపి గుర్తులు

- దెబ్బలు తిన్న చేతులే... నేడు జాతీయస్థాయిలో సంతకాలు చేస్తున్నాయి
- ఆనాటి విద్యార్థుల గురుభక్తిని గుర్తుచేసిన మంత్రి ఆనం
- టీచర్లు, విద్యార్థులది గొప్ప అవినావభావ అనుబంధమని అభిభాషణ



నెల్లూరు (చైతన్య రథం): ఆనాటి గురువుల బెత్తం దెబ్బలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని, దెబ్బలుతిన్న అరచేతులే నేడు ఉన్నత స్థానాల్లో సంతకాలు చేస్తున్నాయని ఆనాటి సంగతులను, గురువుల గొప్పతనాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేటి తరం విద్యార్థులకు వివరించారు. ఇందుకు నెల్లూరు జిల్లా, చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఆత్మీయ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోషల్ మీడియాలో ఒక వచ్చిన వీడియోను విద్యార్థులకు విద్యార్థులకు చూపించారు. ఆ వీడియోలో ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత రంగాల్లో మంచి గుర్తింపు పొందిన వారందరూ, తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలి వద్దకు వచ్చి, ఆమెతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం, తాము ఆనాడు తిన్న బెత్తం దెబ్బలను అరచేతులను చూపించి మళ్లీ కొట్టమని అడగడం వంటి మధురమైన దృశ్యాలను విద్యార్థులకు మంత్రి చూపించి, బెత్తం దెబ్బల మాధుర్యాన్ని, గురువులకు, విద్యార్థులకు ఉన్న అవినావభావ అనుబంధాన్ని నేటితరం విద్యార్థులకు వివరించారు, నేటితరం విద్యార్థులందరూ గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో ముందుకు సాగితే విజయాలను అందిపుచ్చుకోవచ్చని, మంచి పౌరులుగా రాణించి సమాజానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా వీడియోను మంత్రి ఆనం విద్యార్థులకు వివరించిన తీరు ప్రతి ఒకరిని ఆలోచింపజేసింది... విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది.

## మృతుడు నాగలింగం కుటుంబానికి అండగా ఉంటాం

**- మంత్రి అచ్చెన్నాయుడు హామీ**



అమరావతి (చైతన్య రథం): అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు చిల్లా నాగలింగం అప్పుల బాధలను తట్టుకోలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమైన సంఘటన అని.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నానని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నాగలింగం తనకున్న సుమారు 83 సెంట్ల వ్యవసాయ భూమితోపాటు మరో 3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని అరటి సాగు చేసేవారు. వ్యవసాయంతో పాటు, మండలంలోని ఇతర అరటి రైతుల నుండి పంటను కొనుగోలు చేసి బెంగళూరుకు ఎగుమతి చేసే ట్రేడింగ్ వ్యాపారంలో కూడా నిమగ్నమయ్యారు. అయితే 2021-2024 మధ్యకాలంలో అరటి పంటకు సరైన ధరలు పలకకపో వడం, ఎగుమతి చేసిన పంటకు చెల్లింపులు రాకపోవడంతో ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింది. అప్పులకు పెరిగిన వడ్డీలు, ట్రేడింగ్ వ్యాపారం పూర్తిగా నష్టాల్లో పడటం వల్ల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. కారణం ఏదైనా సరే, రైతన్నను ఆదుకోవడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అయితే, శవ రాజకీయాలకు అలవాటు పడిన YCP నాయకులు.. ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన అప్పుల భాధలతో జరిగిన ఈ విషాద మరణాన్ని, అరటి పంటకు కిట్టుబాటు ధరలు రాకపోవడమే కారణమని వక్రీకరించి ప్రజల్లో అపార్థం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి హేయమైన రాజకీయ ప్రయత్నాలు తీవ్రంగా ఖండించదగినవి, సిగ్గుచేటు చర్యలు అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## మంత్రి కొలుసు ఔదార్యం!

**అయ్యప్ప భక్తలకు ప్రత్యేక విమాన సదుపాయం**



హైదరాబాద్ (చైతన్య రథం): ఇండిగో ఫ్లైట్ రద్దు కారణంగా.. ఇబ్బందుల్లో పడిన అయ్యప్ప భక్తులపట్ల మంత్రి కొలుసు పార్థసారథి ఔదార్యం ప్రదర్శించారు. శుక్రవారం తెల్లవారుజామున శంషాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో విజయవాడ ఫ్లైట్ కోసం వేచివున్న మంత్రి పార్థసారథి ఫ్లైట్ ఆలస్యమైంది. మరోవైపు శబరిమల వెళ్లేందుకు పలువురు స్వాములు కూడా తాము వెళ్లాల్సిన ఇండిగో ఫ్లైట్ కాన్సిల్ అవడంతో ఆందోళనకు గురవ్వడం మంత్రి కంటపడింది. ఫ్లైట్ లేట్ కారణంగా స్వామి దర్శనమే దొరకదని ఆందోళన పడుతున్న అయ్యప్ప భక్తులకు మంత్రి కొలుసు ధైర్యం చెప్పారు. ఇండిగో సిబ్బందితో మాట్లాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. తక్షణం. కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో ఫోన్‌లో మాట్లాడి, అక్కడే దగ్గరుండి అయ్యప్ప భక్తులకు ప్రత్యేక సదుపాయం కల్పించారు. శబరిమల విమానం బయలుదేరి వెళ్ళేదాకా పరిస్థితిని పర్యవేక్షించారు. తాను స్వయంగా విజయవాడ వెళ్లవలసిన విమానం మిస్ అయినా అక్కడే ఉండి.. తరువాత రోడ్డుమార్గం ద్వారా విద్యా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నూజివీడులో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ సమావేశానికి హాజరయ్యారు. స్వాములు తమ కోసం తెల్లవారుఝాము నుంచి శ్రమపడి ప్రయాణ వసతి కల్పించారని, ఆయనవల్లే సకాలంలో దర్శన భాగ్యం కలిగే అవకాశం పొందామని మంత్రి కొలుసు పార్థసారదికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతిష్టాత్మంగా మెగా పీటీఎం 3.0



- గత ఏడాది 'మెగా'తో గిన్నిస్ రికార్డు సాధించాం
- విద్యలో విప్లవాత్మక మార్పు.. మంత్రి లోకేష్ కృషే
- దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం ఆయనది
- చదువే మన పిల్లలకు మనమిచ్చే విలువైన ఆస్తి
- కందలూరు పీటీఎంలో మంత్రి డోలా ఉద్ఘాటన



టంగుటూరు (చైతన్య రథం): విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా తీసుకువస్తున్న సంస్కరణలే దీనికి నిదర్శనం అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం కొణిజేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కందలూరు ఎంపీ యూపీ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ -3.0) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు వీరికి ఘన స్వాగతం పలుకుగా ముందుగా స్కూల్ ప్రాంగణంలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలవేసి వీరు పుష్పాంజలి ఘటించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్, పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మంత్రి, కలెక్టర్ కూర్చుని వారితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత జిల్లాలో కొత్తగా రూ.92.5 కోట్లతో అదనపు తరగతి గదులను వివిధ పాఠశాలలకు మంజూరు చేశామన్నారు. త్వరలోనే ఈ పనులు కూడా ప్రారంభమవుతాయి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేశామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నామని, సమగ్ర అంశాలతో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాలు, బూట్లు ఇస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం సరఫరా చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. పాఠశాలల్లో క్రమంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణ పైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. 'లీప్' యాప్ ద్వారా ఆయా విషయాలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వందరోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేయడం ద్వారా పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. గత ఏడాది పదవ తరగతి, ఇంటర్మీడియట్లో తెలుగు సబ్జెక్టులో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు తెలుగు టీచర్ ఝాన్సీ లక్ష్మీబాయి తన సొంత డబ్బులతో చేసిన ఆర్థిక సహాయాన్ని విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్, ఇతర అధికారులు భోజనం చేశారు.



*సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథన్‌ను మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్‌కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణపై పలు అంశాలపై చర్చించారు.*

# ప్రజారోగ్యమే సీఎం ప్రాధాన్యం

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి డోలా

విజయవాడ (చైతన్య రథం): ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రథమ ప్రాధాన్యమని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. శుక్రవారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొండపి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1245 మంది లబ్ధిదారులకు రూ.9.70 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు అందచేశామన్నారు. పేదల ఆరోగ్యం, సంక్షేమంపట్ల సీఎం చంద్రబాబు చూపుతోన్న ప్రత్యేక శ్రద్ధకు ఇది నిదర్శనమన్నారు. వైద్యం కోసం పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పంపిణీ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు పేదల కోసం రూ.25 లక్షల హెల్త్ పాలసీ తెస్తోన్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంజీవని పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ని డిజిటలైజేషన్ చేయనున్నట్టు స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ప్రజారోగ్యాన్ని గాలికొదిలి వైద్యరంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. నేడు కూటమి పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, సౌకర్యాలు అందుతున్నాయని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వివరించారు.



# ఆధ్యాత్మికతపై అధర్మ దాడి

పురాణ ప్రసిద్ధిగాంచిన అతి ప్రాచీన మహాక్షేత్రం, చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన దివ్యధామం తిరుమల. ఎందరో చక్రవర్తులు, భక్తయోగులు కొలిచిన సంస్కృతి సౌధం, కలియుగ స్వర్గధామం తిరుమల. బ్రహ్మాండ పురాణంలో "కలియుగే తు వైకుంఠః శేషాచల సమాశ్రితః" అని వర్ణితమైన శేషాచల కొండల్లో ఆసీనుడైన శ్రీనివాసుడు ఆధ్యాత్మికతకు మాత్రమే కాక, భారతీయ చరిత్ర, సంస్కృతికి ప్రతీక. వేల సంవత్సరాలుగా మతం, కులం, భాష, రాజ్యాలు మారినా "ఏకో విష్ణుః మహద్భూతం పృథగ్భూతాన్యనేకశః" అనే ఏకైక విశ్వాసాన్ని అలుపెరుగని శక్తితో కాపాడుకుంటూ తిరుమల అభివృద్ధి చెందింది.



**తిరుమల చరిత్ర**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ చరిత్ర 9వ శతాబ్దంనుంచి ప్రారంభమైంది. పల్లవ, చోళ, పాండ్య, విజయనగర రాజులు (నందివర్మ, రాజరాజ–రాజేంద్ర చోళులు, హరిహర–బుక్క, కృష్ణదేవరాయలు మొదలైనవారు) తిరుమల ప్రతిష్టను కాపాడి, అభివృద్ధి చేశారు. అల్లసాని పెద్దన, తెనాలి రామకృష్ణుడు, అన్నమయ్యవంటి కవులు వాళ్ల రచనలతో తిరుమల వైభవాన్ని ప్రచారం చేశారు. 14వ శతాబ్దంలో ఢిల్లీ సుల్తానులు, తుఘ్లక్‌లు దక్షిణ దేవాలయాలను ధ్వంసం చేసినా తిరుమలను తాకలేదు. ఆ సమయంలో శ్రీరంగనాథ గుడి విగ్రహాలను సైతం తిరుమలలో భద్రపరచారంటే అర్థం చేసుకోవచ్చు గోవిందుడు మతాలకతీతుడని. బ్రిటిష్ పాలనలో సైతం (19వ శతాబ్దం) ఈస్ట్ ఇండియా కంపెనీ తిరుమల గుడి వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా అభివృద్ధికి సహకరించింది. 1843లో మహంత్ వ్యవస్థ రద్దు, 1933లో టీటీడీ ఏర్పాటు, 1951–1987 మధ్య ఎండోమెంట్స్ చట్టాలతో స్వతంత్ర పరిపాలనవంటి పలు అభివృద్ధి పనులు బ్రిటిష్ పాలనలోనే జరిగాయి.

**శ్రీవారి లడ్డు -310 ఏళ్ల పవిత్ర పరంపర**

తిరుమల అంటేనే మనందరి మనసులో ముందుగా మెదిలేది స్వామివారి ప్రసాదం లడ్డు. 1715 ఆగస్టు 2 (శ్రావణ శుద్ధ ఏకాదశి శనివారం) నుంచి ప్రారంభమైన ఈ లడ్డు ప్రసాద పంపిణీ 2025నాటికి పూర్తి 310 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. పప్పు, నెయ్యి, చక్కెర, యాలకులు, జీడిపప్పు, కిస్మిస్‌లతో తయారయ్యే లడ్డు రుచితోపాటు సుగంధం, పవిత్రతలతో ప్రపంచవ్యాప్త భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. 2009లో భారతదేశంలోనే మొదటి ఆలయ ప్రసాదంగా జీఐ ట్యాగ్, 2014లో ట్రేడ్‌మార్క్, 2017లో ఇండియా పోస్ట్ ప్రత్యేక తపాలా బిళ్ల –ఈ గౌరవాలన్నీ తిరుమల లడ్డుకే దక్కాయి.

**తిరుమల చుట్టూ వివాదాలు -భక్తుల హృదయాల్లో లోతైన గాయాలు**

సహస్రాబ్దాల చరిత్ర కలిగిన తిరుమల పవిత్రతను మతం, కులం, రాజ్యాలు మారినా అందరూ ఏకమై కాపాడుకున్నారు. కానీ గత ప్రభుత్వ నిర్వాకంవల్ల కల్తీ నెయ్యి నిజాలు, పరకామణి కుంభకోణాలు, స్వామివారి ఆస్తుల దోపిడీ, ఆలయ నిర్వహణలో అవకతవకలువంటి వివాదాలు టీటీడీ ప్రతిష్టను దెబ్బతీసి, కోట్లాది భక్తుల మనసుల్లో తీరని బాధను కలిగించాయి.

**కల్తీ నెయ్యి -ప్రసాదం కల్తీ**

కలియుగ బ్రహ్మాండనాయకుడి దర్శనం తర్వాత భక్తి భావంతో స్వీకరించే పవిత్ర ప్రసాదమే 'తిరుమల లడ్డూ'. ఎన్ని లడ్డులు ఉన్నా స్వామివారి లడ్డూకు ఉన్న ప్రత్యేకత అపారం. ఈ లడ్డూ రుచి, సుగంధం భూలోకంలో ఏ లడ్డూకూ సాటిరాదంటే అతిశయోక్తి కాదు. శ్రీవారిని దర్శించిన ప్రతి భక్తుడూ ఈ ప్రసాదాన్ని తప్పనిసరిగా స్వీకరిస్తాడు. తిరుమలకు రాలేని వారు,.. కుటుంబీకులు లేదా స్నేహితుల ద్వారా తెప్పించుకుని ఆనందంగా తింటారు. అయితే గత ప్రభుత్వ హయాంలో లడ్డూల్లో రసాయనాలతో కూడిన కల్తీ నెయ్యి ఉపయోగించారన్న చేదు సత్యాలు, ల్యాబ్ నివేదికలు బయటపడ్డాయి. పాలు తాగే చిన్న పిల్లలకు కూడా ఇచ్చే పవిత్ర ప్రసాదం ఇలా కలుషితమైందన్న ఆలోచనే భరించలేనిది. ఎన్నో మహిమలతో కోట్లాది భక్తులకు శ్రీనివాసుడితో గాఢ అనుబంధం ఉంది. లడ్డూపట్ల పవిత్ర భావన ఉంది. ఈ భక్తి బంధాన్ని దెబ్బతీసే రాజకీయ స్వార్థం, అవినీతి, అవిశ్వాసం ఎన్నటికీ క్షమించరానివి.

**పరకామణి దోపిడీ**

మనలో ప్రతి ఒక్కరూ తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి హుండీలో కానుకలు, ముడుపులు సమర్పిస్తాం. కోరికలు నెరవేరాలని ఆశిస్తాం. ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని ఏడుకొండలు ఎక్కి శ్రీవారి దర్శనంతో అలౌకిక ఆనందాన్ని అనుభవించే భక్తులు... ఆ స్వామికి కానుకలు సమర్పించడంలోనూ గాఢమైన ఆత్మతృప్తి పొందుతారు. కష్టపడి సమకూర్చిన సొమ్ముతో భక్తుల కోరికలు తీర్చే ఆపద్మొక్కులవాడికి ముడుపులు చెల్లించే భక్తులను పరకామణి దోపిడీ కేసు, దొంగతనం బయటపడకుండా రాజీ చేసిన విధానం తీవ్రంగా కలచివేసింది.

**స్వామివారికి తలనీలాలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే ప్రతి భక్తుడూ కోరికలు తీరినందుకు మొక్కుబడులు చెల్లించే రూపంలో తలనీలాలు సమర్పించడం అనాది ఆచారం. తలనీలాలు మనిషి అహంకారం, అందం, బంధనాలను సూచిస్తాయి. భక్తుడు తలనీలాలు సమర్పించడం అంటే తనలోని అహంకారం, భౌతిక బంధాలు, పాత కర్మలను స్వామి పాదాల చెంత వదిలివేయడం, కొత్త జీవితం, ఆత్మశోధన ప్రారంభానికి ప్రతీక. అందుకే సమర్పణ తర్వాత భక్తుడు తేలికైన అనుభూతి పొందుతాడు. టీటీడీ సంవత్సరానికి సుమారు 200 టన్నుల (రెండు లక్షల కిలోలు) జుట్టును సేకరిస్తుంది. వేలం ద్వారా రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అయితే వెంకన్నకు సమర్పించే ఈ తలనీలాలను కూడా గత ప్రభుత్వంలోని దోపిడీదారులు వదిలిపెట్టలేదు. రూ.2 కోట్ల విలువైన తలనీలాలు మయన్మార్ మీదుగా థాయ్‌లాండ్‌నుంచి చైనాకు అక్రమంగా తరలించబడుతుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకున్న వార్త యావత్ భక్తులను తీవ్రంగా కలచివేసింది.

**తిరుమల వేదికగా ఎన్నో పాపాలు**

తిరుమలలో అన్యమతస్థుల నియామకాలు, బస్సు టికెట్లపై అన్యమత ప్రచారం, కొండపై అన్యమత గుర్తులు, టీటీడీ వెబ్‌సైట్‌లో అన్యమత బోధనలు, భక్తులకు అశ్లీల వెబ్‌లింకులు పంపడం వంటి చర్యలతో స్వామివారి ప్రతిష్టను దిగజార్చారు. దర్శనం, వసతి, అద్దె, టోల్ గేట్, ప్రసాదాల ధరలు భారీగా పెంచి సామాన్య భక్తుడికి వెంకన్న దర్శనం అందని ద్రాక్ష చేశారు. టీటీడీని ఆదాయ మూలంగా మార్చి రాజకీయ ప్రయోజనాలు, ఎన్నికల ప్రచారానికి దుర్వినియోగం చేశారు. లక్షలాది లడ్డూలను కరపత్రాల్లా పంచి ఓట్ల కోసం దుర్వినియోగం చేశారు. సామాజిక న్యాయం పేరుతో ఒకే సామాజిక వర్గానికి పాలకమండలిలో ఎక్కువ పదవులు కట్టబెట్టారు. అన్నదానంలో నాణ్యతలేని బియ్యం, కల్తీ పదార్థాలు వాడారు. తరిగొండ వెంగమాంబ సత్రంలో భక్తుల తిరుగుబాటు దేశవ్యాప్త చర్చనీయాంశమైంది. స్వామి నిధులను తిరుపతి మున్సిపాలిటీ పేరుతో దారి మళ్లించి కోట్లు దోచుకున్నారు. వీఐపీ బ్రేక్, సేవా టిక్కెట్లు అమ్మకాలు, దర్శన టిక్కెట్లు, ప్రసాదాల్లో బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకున్నారు. శారదా పీఠానికి నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలు భూమి కేటాయింపులు, అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. టీటీడీ ఫిక్స్ డిపాజిట్ రూ.5 వేల కోట్లు దారి మళ్లించే ప్రయత్నానికి హైకోర్టు అడ్డుకట్ట వేసింది.

**కోట్లాదిమంది భక్తుల కోరిక**

వేలాది సంవత్సరాలుగా కులం, మతం, భాష, రాజ్యాలు మారినా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని ఆలయ పవిత్రత, ప్రతిష్టను అందరూ గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారు. కానీ గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలోనే ఆ పవిత్రతను రాజకీయ స్వార్థం, వ్యక్తిగత దోపిడీకి అడ్డాగా మార్చి మహాపాపం చేశారు. తిరుమలను, టీటీడీని రాజకీయ అవసరాలకు మలచి, స్వామి ప్రతిష్టను నీచంగా దిగజార్చి, కోటానుకోట్ల హిందూ భక్తుల గుండెల్లో లోతైన గాయం చేశారు.

**ఇది కేవలం డబ్బు దోపిడీ మాత్రమే కాదు...**
**హిందూ ధర్మంపై దాడి...**
**భక్తుల మనోభావాలపై దాడి...**
**కలియుగ దైవంపట్ల జరిగిన నేరపూరిత దాడి.**
**ఈ అపచారం ఎవరూ సహించలేనిది... ఎన్నడూ మరచిపోలేనిది.**
**కోట్లాది భక్తుల గుండెల్లో ఒక్కటే కోరిక...**
**ఆలయ నిర్వహణలో రాజకీయ ప్రభావం, ధన ప్రాధాన్యం లేకుండా శాస్త్రోక్త విధానాలు, ఆలయ చరిత్ర–సంప్రదాయాలకు కట్టుబడి పాటించాలి.**
**నైతికంగా, ధార్మికంగా, ఆధ్యాత్మికంగా చూసినా దేవాలయ విధివిధానాలు ఎన్నటికీ అస్తవ్యస్తం కాకూడదు.**
**ఏ వ్యవస్థనైనా దాని సంప్రదాయాలను గౌరవిస్తూ, సంస్కారవంతంగా నిర్వహించే పాలకులు ఉండాలి.**
**తిరుమల మళ్లీ పవిత్రంగా, మతాలకతీతంగా కలియుగ వైకుంఠంగా మెరవాలి...**
**స్వామి పవిత్రతను దిగజార్చిన నేరస్తులను ఎన్నటికీ వదలకూడదు...**
**గోవిందా... గోవిందా...**

**- బుచ్చి రాంప్రసాద్,**
**ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్**

# ఎడ్యుకేట్... ఎంగేజ్... ఎంపవర్‌తో విద్యారంగంలో విప్లవం : ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం హిరమండలం మండలం కేంద్రంలో ఉన్న కేజీబీవీ స్కూల్‌లో నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు, విద్యార్థుల (మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0)మీటింగ్‌లో ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... “మన విద్యా వ్యవస్థలో ఒక కొత్త అధ్యాయానికి ఇది నాంది. నేడు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తు, ప్రైవేట్ స్కూళ్లకు సరితూగే స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్యం” అని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రవేశపెట్టిన ఎడ్యుకేట్... ఎంగేజ్...ఎంపవర్ విధానం దేశంలోనే విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందన్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని అంచనా వేసే విధానం అపూర్వమని తెలిపారు. ”స్టార్ రేటింగ్ విధానం ద్వారా ప్రతి పాఠశాల స్థాయిని గుర్తించి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడం మా లక్ష్యం. ఈ మార్పు ఒక్క ప్రభుత్వంతో కాదు... తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం మొత్తం కలిసి ముందుకు వచ్చినప్పుడే సాధ్యమవుతుంది.” అని అన్నారు. ఈ సమావేశంలో మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా భారత్ X సౌతాఫ్రికా వన్డే మ్యాచ్

**● ఏర్పాట్లను పరిశీలించిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్**



విశాఖపట్నం (చైతన్యరథం): ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం జరగబోయే మూడు వన్డేకు అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో పూర్తి చేయటం జరిగిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ అన్నారు. శనివారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే మ్యాచ్‌కి సంబంధించిన ఏర్పాట్లును ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, వైస్ ప్రెసిడెంట్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రే, ఏసీఏ సి.ఎ.వో జై కిషన్ లతో శుక్రవారం సాయంత్రం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. స్టేడియం మొత్తం తిరిగి ఏర్పాట్లును స్వయంగా సమీక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి భద్రత పరంగా తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకోవటంతో పాటు తగు సూచనలు, సలహాలు అందించారు. స్టేడియం లోపల, వెలుపల ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ప్రేక్షకులకు అవసరమైన తాగునీరు, శౌచాలయాలు, వైద్య సౌకర్యాలతోపాటు అగ్నిమాపక భద్రత వంటి కనీస వసతులు సరిగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. వీఐపీ, వీవీఐపీ గ్యాలరీలు, ప్రముఖుల రాకపోకలు, వారి భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. మ్యాచ్ నిర్వహణలో పాల్గొనే ఏసీఏ సిబ్బంది, ఇతర ఏజెన్సీలు, పోలీసు యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత విశాఖపట్నంలో జరగనున్న క్రికెట్ మ్యాచ్‌ను విజయవంతంగా, ఒక పండగ వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ సమగ్ర ఏర్పాట్లు మ్యాచ్‌ను చూసేందుకు వచ్చే వేలాది మంది క్రీడాభిమానులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన అనుభవాన్ని అందిస్తాయని స్పష్టం చేశారు.

# వేటకి వెళ్లని మత్స్యకారులకు ప్రభుత్వం 50 కేజీల బియ్యం మంజూరు

**●మత్స్యకారుల వినతిని పరిగణలోకి తీసుకున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



నిమ్మాడ (చైతన్యరథం): మొంథా తుఫాన్ కారణంగా ప్రభుత్వం “వేటకు వెళ్లరాదని ప్రకటించడంతో మత్స్యకారులు 5రోజులు పాటు వేటకు వెళ్లలేదు, జీవన భృతిని ప్రభుత్వం ఇస్తుందని ప్రకటించింది. దీనితో వారందరికీ 50 కేజీల బియ్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అయితే అర్హత ఉన్న వారు ,జాబితాలో లేని వారికి కూడా ఇవ్వాలని వారంతా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి వినతని అందజేశారు. మంత్రి స్పందించి అర్హులందరికీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీనితో నియోజకవర్గంలో 11 మత్స్యకార గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. 4030 మంది కుటుంబాలకు లబ్ధిదారులకు చేకూరుతుందని మంత్రి ప్రత్యేక చొరవతో వారందరికీ 50 కేజీలు మంజూరు అయింది. బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు. త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మా వినతని పరిగణలోకి తీసుకొని మంజూరు చేయడం పట్ల మంత్రికి మత్స్యకార కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

# ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి

**●విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గోండు శంకర్**



శ్రీకాకుళం (చైతన్యరథం): ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వ విద్యాలయాలను అభివృద్ధి చేస్తున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాకుళం నగర పరిధి ఏవి ఎన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేటీఎం 3.0 సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... తల్లిదండ్రులే విద్యార్థులకు మొదటి గురువులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా ప్రమాణాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని, విద్యార్థుల్లో నైపుణ్యం పెంచాలి, ఉన్నత విలువలు పెంచాలి, టీచర్లతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి, పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులు, పిల్లల్లో ప్రత్యేక ప్రతిభను గుర్తించి ప్రోత్సహించండి, పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి వారి కన్నా పెద్ద కలల సహకారానికి కృషి చేయండి. ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించండి, ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే ఉన్నత శిఖరాల్లో ఉన్నారు. ఎమ్మెల్యే శంకర్ ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు మీడియంలో చదువుకున్నారు. 8, 9 ,10 సైకిల్ పైన రెండు కిలోమీటర్లు ప్రయాణించి చదువుకున్నాను. ఎంతో కష్టపడి ఈరోజు ప్రజాసేవ చేస్తున్నానని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాల ఎంతో అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. పిల్లల చదువుల కోసం కనీసం ఒక అరగంట రోజుకు కేటాయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థు చదువుతోపాటు బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దనందుకు కృషి చేస్తున్నారు. మంచి అభిప్రాయం ఉండాలి, అలాగే పాఠశాలను పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. పాఠశాలను దేవాలయముల అందరూ కలిసి అభివృద్ధి చేయాలి. పొద్దున్నే లేవాలి టైంకి స్కూల్ వర్క్ చేయాలి, సెల్ ఫోన్లు టీవీల్లో సమయాన్ని కేటాయించకుండా సమయాన్ని తగ్గించి పుస్తకాలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా పిల్లలను ప్రోత్సహించాలి. ఆరోగ్యం ఉంటేనే చదువుకునేది అవకాశం లభిస్తుంది ఆటలు పాటలతో ఉత్సాహంగా చదువుకోవాలి. ఇటీవల నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శన చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. విప్లవాత్మకమైన మార్పులను తీసుకొస్తే భవిష్యత్తుకు అనాధ వేస్తున్నారని తెలిపారు. ఆత్మీయ సమావేశం విచ్చేసి తల్లిదండ్రులందరినీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు, స్థానిక కూటమి నాయకులకు, ఇతర విద్యాశాఖ అధికారులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు ఆడటం జగన్‌కు అలవాటుగా మారింది : మంత్రి సంధ్యారాణి



అమరావతి: గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సీఎం జగన్కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, డైట్ బిల్లులు తామే చెల్లించామన్నారు. భోజనం, యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. “వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి, చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులను చులకన చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75 వేలు అయితే దొంగతనం చేయవచ్చా?” అని సంధ్యారాణి నిలదీశారు.

# ప్రతి విద్యార్థికి ఉత్తమ భవిష్యత్తు అందించడయే మన బాధ్యత

**●విజయనగరం వంగర మండల పాఠశాలల్లో ఘనంగా మెగా పీటీఎం... పాల్గొన్న ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ**



విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ 3.0లో భాగంగా, విజయనగరం జిల్లా వంగర మండలంలోని కేజీబీవీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మాట్లాడుతూ... విద్యా వ్యవస్థను పూర్తిగా మార్పులు చేర్పులు చేసి, ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తీసుకువెళ్లడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. నూతన విధానాలు, ఆధునిక సదుపాయాలు, డిజిటల్ లెర్నింగ్, ఇంగ్లిష్ మీడియం బోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు కెరీర్ -గ్యారెంటీ విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీకి తగిన స్థాయి సామర్థ్యాలను అందిస్తాయని తెలిపారు. పదేళ్లలో విద్య రంగాన్ని ప్రపంచంలోనే ఉత్తమ మూల్యాంకన ప్రమాణాలకు తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొంటూ, తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు–ప్రభుత్వం అనే మూడు భాగస్వాములు కలిసి పనిచేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు వెలుగులు నింపుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, పాఠశాలలలో ఇటీవల అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల పురోగతి, నిర్వహించిన పరీక్షల ఫలితాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాల ‘మోడల్ స్కూల్’గా మారాలి, ఒక్కొక్క విద్యార్థి ఉత్తమ భవిష్యత్తును సాధించాలి అనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందనను పొందుతోందన్నారు.

## రజకుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రజకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారికి ప్రత్యేక కాలనీ ఏ ర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గోరంట్ల బు చ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ 16వ డివిజన్‌లో రూ.17.70 లక్షల వ్యయంతో చేపట్టిన గౌతమి దోభిఖాన ఆధు నీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో తొలి దోభిఖాన ఇదేనని,తన హయాంలోనే దానిని నిర్మించామన్నారు. పైప్‌లైన్ పాడై నీరు సరిగా అందడంలేదని, దాంతో దోబీఖానను ఆధునీకరిస్తున్నామని, మరో బోరు వేయిస్తామన్నారు. అలాగే జంగిల్ క్లియరెన్స్ చేయించా లన్నారు. తొలుత స్థానిక యూపీహెచ్‌సీలో స్వీయ నిధులతో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేశారు. టీబీ రోగులకు పౌష్టికాహారం నిమిత్తం రూ.30 వేలు అందజేశారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

## ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహకారం అందిస్తాం : కుడుపూడి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తనవంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో రాజమండ్రి సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్, కుడుపూడి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు విద్యా రంగం అభివృద్ధికి అందిస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్తిబాబు శాలువా కప్పి అభినందన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్.ఎం, తెలుగు దేశం పార్టీ నాయకులు జక్కంపూడి అర్జున్, బొమ్మనమైన శ్రీనివాస్,శ్రీదేవి, నాగమణి, సరోజిని, సాయి లక్ష్మి, ప్రసాద్, నాని తదితరులు పాల్గొన్నారు.

## భావి భారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుంది

**●కూటమి అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): భావిభారత సమాజం పాఠశాలల నుంచే రూపొందుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ఆయన పాల్గొన్నారు.పాఠశాలలో పాల్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులతో, విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో మాట్లాడారు. ఒక రైతు అయినా,ఒక పారిశ్రామికవేత్త అయినా, ఒక రాజకీయ నాయకుడు అయినా విద్యార్థుల నుంచే వస్తారన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యేనాటికి కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పశువులు తిరుగుతూ ఉండేవని, అటువంటి పాఠశాలను అభివృద్ధిపథంలో నడిపామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాడు - నేడు పేరుతో కొన్ని పాఠశాలల్లో రంగుల మార్పు, అసంపూర్తి పనులతో వాటి భవిష్యత్తును గాలిలోకి నెట్టారని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా విద్యా వ్యవస్థకు ఇబ్బందులు కలిగించారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో డబల్ ఇంజన్ సర్కార్ ప్రజల కోసం భావితరాల కోసం ఆలోచిస్తూ పనిచేస్తున్నాయన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ విద్యా శాఖ మంత్రిగా ఏరీ కోరి బాధ్యతలు తీసుకుని ఆ శాఖ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని అభినందించారు. విద్యాశాఖ మంత్రిగా మంచి పేరు తెచ్చుకోవడం చాలా కష్టంగా గతంలో ఉండేదని అయితే తన పనితీరుతో అందరి ప్రశంసలు అందుకునేలా నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడి ప్రభుత్వ పాఠశాలలు ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఉన్నా విద్యావ్యవస్థను గాడిలో పెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన మంచి విద్యను అందజేస్తున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య, నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.

## పండుగలా మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం



అమలాపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాశాఖ నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం పండుగలా జరిగిందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. పట్టణంలోని మహాత్మా గాంధీ మునిసిపల్ హైస్కూల్‌లో జరిగిన మెగా పీటీఎం 3.0 కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్నారని, విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యా వ్యవస్థలోనే వినూత్న రీతిలో మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ఈ మార్పుల వల్ల విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు. తాను కూడా ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థినని గుర్తు చేశారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఢిల్లీ స్థాయి వరకూ వెళ్లారంటే అది ఈ హైస్కూల్ ఉపాధ్యాయుల పని తీరుకి నిదర్శనం అన్నారు. హైస్కూల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇందుకోసం కోరిన విధంగా సైకిల్ షెడ్డు మరియు అభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మునిసిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, అమలాపురం టీడీపీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, ఏడిద శ్రీను, పిండి రాజా, కౌన్సిలర్ పిండి అమరావతి, దున్నాల దుర్గా, దిన్న బాబు, పుల్లయ్య నాయుడు, బొర్రా ఈశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు గాణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): విద్యా రంగాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 3.0 లో భాగంగా రాయవరం మండలం, రాయవరం శ్రీ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి, వారి ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకోవాలని, నూతన ప్రయోగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పీటీఎంలో పాల్గొన్న గొల్లపల్లి అమూల్య



సఖినేటిపల్లి (చైతన్యరథం): “పిల్లల బంగారు భవిష్యత్తు కోసం.. బడి వైపు ఒక అడుగు” సఖినేటిపల్లి గ్రామంలోని శ్రీ రుద్రరాజు రామలింగరాజు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొల్లపల్లి అమూల్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ... పిల్లలు ముఖంలో ఆనందాన్ని చూస్తుంటే మాకెంతో కూడా ఎంతో ఆనందంగా ఉందని, చాక్లెట్, బిస్కెట్ ఫ్యాక్టరీలు మనకు తెలుసు కదా అలాగే స్కూల్ కూడా విలువలతో కూడిన మనిషిని తయారుచేసే ఫ్యాక్టరీ అని నేను భావిస్తాను, రాయిని శిల్పంలా మార్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ వీరా మల్లిబాబు, సఖినేటిపల్లి ఎంఈవో దొండపాటి కిషోర్, ప్రధానోపాధ్యాయులు కోలా వీరాస్వామి, సఖినేటిపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, కొండా కిషోర్, పులగం రమేష్, పప్పుల శివప్రసాద్, ఉండ్రాజవరపు బాబూరావు, అయినవిల్లి సత్యనారాయణ, వనమాలి మూలా స్వామి, చింతా లక్ష్మి, గొల్ల జస్పాల్, పడాల శంకరం, రుద్రరాజు శ్రీనివాసరాజు, ఆంజనేయరాజు, ఇందుకూరి రమేష్ రాజు, వెలుగొట్ల మల్లేశ్వరరావు, బల్ల బాబ్జి, యెనుముల రమణ, బెల్లంకొండ సత్యనారాయణ, నామన నాగభూషణం వినుకొండ శ్రీను మరియు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం



రాజానగరం (చైతన్యరథం): ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం సుగమం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రుడా (రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి స్పష్టం చేశారు. రాజానగరం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ‘ప్రజాదర్బార్’ కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించారు.

## పీటీఎం కార్యక్రమం విద్యార్థి పురోగతికి ఎంతో మేలు



కొవ్వూరు (చైతన్యరథం): మండలం పంగిడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన “మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ 3.0” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థి పురోగతి, హాజరు, ప్రవర్తన, ఉత్తీర్ణత శాతం మొదలగు విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలో వనరుల కొరత, భోజనం, మౌలిక సదుపాయలపై ఆరా తీశారు. తమ పిల్లలు విద్యాపరంగా, ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో, సమాజ అంశాలపై ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తల్లిదండ్రులు తెలుసుకునేందుకు విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల నుంచి ఎలాంటి సహకారం కోరుకుంటున్నారో పరస్పరం తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం అత్యంత కీలకం

●మెగా పీటీఎంలో పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఏటి అగ్రహారం పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని ఎన్.సీ.సీ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... రాష్ట్రంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 ద్వారా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంచి విద్యార్థుల విద్యా పురోగతిని సక్రమంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపట్టిన చర్యలు ఎంతో ప్రశంసనీయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కొత్త పాఠ్యపుస్తకాలలో లింగ సమానతను ప్రతిబింబించే విధంగా చేసిన మార్పులు విద్యార్థుల్లో సరైన దృక్పథాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. స్కూల్ పై తల్లిదండ్రుల అభిప్రాయాలు అత్యంత విలువైనవని, పిల్లల పర్యవేక్షణ ఇంటి నుంచే ప్రారంభమవుతుందని, హోం వర్క్, క్రమశిక్షణ, మొబైల్ వినియోగం, ప్రవర్తన వంటి అంశాల్లో తల్లిదండ్రులు సరైన దృష్టి పెట్టాలని సూచించారు. 76% ఉత్తీర్ణత సాధించిన ఈ పాఠశాల 85-90 పైగా లక్ష్యంగా పెట్టుకొని ర్యాంకులు మరింత పెంచాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ప్రిన్సిపాల్స్, టీచర్స్, విద్యార్థులను కోరారు.

## పిల్లల భవితకు తల్లిదండ్రులు, టీచర్స్ వారధి

●విద్యార్థుల సామర్థ్యాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవాలి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): విద్యార్థుల సామర్థ్యం తెలుసుకునేందుకు వారధిగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ దోహదం చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులోని గవర్నమెంట్ బాలుర హైస్కూల్, కొత్తపేట కసయమ్మ హైస్కూల్, ఉమెన్స్ కాలేజీలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు సీఎం చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన మహోన్నత కార్యక్రమం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అని కొనియాడారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకే ఇది సరైన వేదికని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, విద్య, ప్రవర్తన వంటి అంశాలు పాఠశాల, ఇంటికి మధ్య ఉన్న సమన్వయంపై ఆధారపడి ఉంటాయని స్పష్టం చేశారు. అందుకే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ప్రిన్సిపాల్ తరచుగా తల్లిదండ్రులను పిలిచి మాట్లాడుతూ ఉండాలని సూచించారు. ఆయా విద్యా సంస్థల్లో ఎలాంటి అవసరాలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు బోధనకే పరిమితం కాకుండా విలువలు, క్రమశిక్షణ, బాధ్యతలనూ అక్షరాలతో కలిపి నేర్పించాలని సూచించారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉందని అధికారుల మంచి పనితీరు వల్లే ఇది సాధ్యమైంది అన్నారు అధికారుల పనితీరు వల్లే సాధ్యమైందన్నారు. ప్రతి వారం నిర్వహించే ప్రజాదర్బార్ల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. సమస్యల పరిష్కారంలో రెండో స్థానం నుంచి మొదటి స్థానానికి చేరుకునేందుకు అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల నాయకులు సూర్యం, గ్రామ సర్పంచి లక్ష్మీ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# అభినవ కృష్ణార్జునులు చంద్రబాబు.. పవన్ కళ్యాణ్

◆ వైసీపీ విధ్వంసంతో భ్రష్టుపట్టిన విద్యావ్యవస్థను చక్కదిద్దిన నాయకుడు నారా లోకేశ్

◆ మెగా పీటీఎం కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): కోట్లాది అభిమానుల గుండె గుడిలో కొలువైన కథానాయకుడు, క్రమశిక్షణ, రుజువర్తన, అంకితభావం కలగలసిన ఆత్మీయుడు, రాజకీయ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని, ఆత్మగౌరవం.. ఆత్మవిశ్వాసం... ఆత్మీయత.. అభిమానాల కలబోత.. అహంకారం ఏమాత్రం లేని వ్యక్తిత్వం ఆయన సొంతమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఇప్పుడు విద్యాభ్యాసం పూర్తిచేసుకునే ప్రతి విద్యార్థికి భవిష్యత్‌లో వారికోసం ఉద్యోగాలు ఎదురుచూసేలా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, వారికి మోదీ సహాయసహకారాలు ఉండటం రాష్ట్రప్రజల అదృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారదా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పీటీఎం 3.0 (ఉపాధ్యాయులు..తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం)లో ప్రత్తిపాటి మాట్లాడారు. మెగాపీటీఎం 1.0 డిసెంబర్ 7, 2024న జరిగిందని, 2.0 జూలై 05, 2025న నిర్వహించుకున్నామని, ఇప్పుడు జరుపుకుంటున్న 3.0 విద్యావ్యవస్థలో సరికొత్త మార్పులు తీసుకురానుందని ప్రత్తిపాటిచెప్పారు.

**పీటీఎంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్ని లోకేశ్ విద్యారంగ ప్రగతిలో భాగస్వాముల్ని చేశారు**

విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా మంత్రి లోకేశ్.. గత పాలకుల నిర్లక్ష్యం..విధ్వంసానికి గురై భ్రష్టుపట్టిపోయిన రాష్ట్ర విద్యారంగాన్ని చక్కదిద్ది పూర్వవైభవం తీసుకొచ్చా రని ప్రత్తిపాటి చెప్పారు. నేటి విద్యార్థులు రేపు ఉన్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ పాఠశాలలు తీసిపోని విధంగా విద్యాభ్యాసం అందేలా చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో విద్యావ్యవస్థపై గొప్ప నమ్మకం కలిగించి, విద్యారంగ ప్రగతిలో వారిని భాగస్వామ్యుల్ని చేశారన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేలా.. తమ బిడ్డల భవిష్యత్‌పై వారు ఆందోళన చెందకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యారంగంతో పాటు.. రాష్ట్రంలోని అన్ని రంగాలు దేశం గర్వించే స్థాయిలో వృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్‌ల నాయకత్వం ఏపీకి ఎంతో అవసరమన్నారు.

**గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందిస్తానన్న పవన్ గొప్ప మనసుకు ప్రత్యేక ధన్యవాదాలు**

పాఠశాల అభివృద్ధికి అవసరమైన వాటిని పవన్ కళ్యాణ్‌కు తెలియచేశానన్న ప్రత్తిపాటి.. పిల్లలకోసం మంచి గ్రంథాలయం.. 25 కంప్యూటర్లు అందచేస్తానన్న ఆయన గొప్ప మనసుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఉపముఖ్యమంత్రి సూచించిన విధంగా ప్రభుత్వ సహకారంతో పాఠశాలకు అవసరమైన ఆటస్థలం కేటాయింపునకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. సభా కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రత్తిపాటి.. విద్యార్థులు.. ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులు.. ఉన్నతాధికారులతో కలిసి పాఠశాలలోనే భోజనం చేశారు.

# దేశంలోనే ఉత్తమ విద్యావిధానం ఏపీలో రూపుదిద్దుకుంటోంది

◆విద్యా వ్యవస్థలో మంత్రి లోకేశ్ సంస్కరణలతో కొత్త మార్పులు

◆మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): దేశంలోనే ఉత్తమ విద్యావ్యవస్థగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రూపుదిద్దుకుంటోందని స్పష్టం చేశా రు వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. కూటమి ప్రభుత్వం 18నెలల పాలన, మంత్రి లోకేష్ శ్రద్ధ, సంస్కరణలతో ప్రభుత్వ బడుల దశ మారుతోందని తెలిపారు. జీవో 117 వంటి అరాచక నిర్ణయాలతో జగన్ పాలనలో అధోగతి పాలైన ప్రభుత్వ విద్యకు ఈ మార్పులతో కొత్తజీవం పోసినట్టైందన్నారు. జరుగుతున్న మార్పులను పేరెంట్ - టీచర్ మీటింగ్‌ల ద్వారా ఆ పురోగతి మొత్తం విద్యార్థుల తల్లిదండ్రుల ముందు పెడుతున్నట్లు చాలా సంతోషంగా ఉందన్నారు. వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్, చీకటీగలపాలెం ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల మధ్య కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్నివిధాల ధ్వంసమైన విద్యా వ్యవస్థను మంత్రి లోకేష్ తిరిగి గాడిన పెడుతున్నారన్నారు. బ్యాగులు, బూట్లు, కిట్లపై ఫోటోల పిచ్చిలేకుండా రాజకీయాలకు దూరంగా విద్యావ్యవస్థకు సరికొత్త రూపునిస్తున్నారన్నారు. బెస్ట్ టీచర్లుగా ఎంపికైన వారిని సింగపూర్ పంపించి శిక్షణ చాలా మంచి విషయం అని, అదేస్ఫూర్తితో వినుకొండ నియోజకవర్గంలో బెస్ట్ టీచర్లుగా వచ్చేవారిని శివశక్తి ఫౌండేషన్ ద్వారా సొంత ఖర్చులతో సింగపూర్ పంపిస్తామన్నారు. అలానే 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులకు రాష్ట్రస్థాయి టాపర్‌కు రూ.3 లక్షలు, జిల్లాస్థాయిలో రూ.2లక్షలు, నియోజకవర్గ స్థాయిలో రూ.లక్ష అందిస్తామన్నారు. నియోజకవర్గంలో సగటు మార్పుల్లో ముందున్న స్కూళ్లకు ఉత్తమ స్కూల్ అవార్డ్, రూ. లక్ష ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఆటల్లో స్కూల్స్‌ను ముందు ఉంచే పీఈటీలకు కూడా రూ. లక్ష చొప్పున ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఉపాధ్యాయుల మధ్య ఐకమత్యం పెంచడాని కే బెస్ట్ స్కూల్స్ విధానం తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం ద్వారా స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పిం చడంతోపాటు టీచర్లలో ఐక్యత, బోధన ప్రమాణాల పెంపు కోసం తల్లికి వందనం ద్వారా ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.15వేల సాయం చేయడం తమ ప్రభుత్వం చిత్తశు ద్ధి నిదర్శనమన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు: మాజీ మంత్రి దేవినేని ఉమ

కంచికచర్ల (చైతన్యరథం): కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లితండ్రులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ 3.0లో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంలో విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో ఆకట్టుకున్నారు. చదువు ఉన్నతిని తెలుపుతూ చైతన్యం కలిగించేలా విద్యార్థుల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతోమంది అత్యున్నత స్థానాలకు ఎదిగారని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఎన్వీ రమణ.. మంత్రులుగా దేవినేని రమణ, దేవినేని ఉమాలు సహా వివిధ రంగాలలో విజయవంతమైన వ్యక్తులుగా ఎదిగారని గుర్తు చేశారు.

# ప్రతి బిడ్డా బడికి రావాలి

**సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపు, పాల్గొన్న డాక్టర్ జెడ్ శివప్రసాద్**




తోటపల్లి గూడూరు, (చైతన్యరథం): మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులు జరిగాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. ప్రతి బిడ్డా బడికి రావాలి...బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలన్నారు. గిరిజన చిన్నారుల్లో డ్రాపవుట్లు లేకుండా చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. తోటపల్లి గూడూరు మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూలు, నాయుడు దశరథరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం)లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు విద్యామిత్ర కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారన్నారు. గతంలో అన్ని పథకాలకు జగనన్న పేర్లేనని గుర్తు చేశారు. చివరకు మా తాతలు ఇచ్చిన భూములకు సంబంధించిన పాసుపుస్తకాలపైనా జగనన్న ఫొటోలేనని ఎద్దేవా చేశారు. ఆ విధానానికి లోకేష్ స్వస్తి పలికి జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు, దేశం కోసం త్యాగాలు చేసిన వారి పేర్లను పెడుతున్నారన్నారు. పీటీఎం-3లో భాగంగా పలు విషయాలపై విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్నామన్నారు. విద్యార్థులకు అవసరమైన గదులు అందుబాటులోకి తెస్తాం సర్వేపల్లి నియోజకవర్గంలో 22149 మంది విద్యార్థులకు రూ.6.15 కోట్ల విలువైన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు పంపిణీ చేశాంతల్లికి వందనం పథకం ద్వారా 32606 మంది విద్యార్థుల తల్లుల అకౌంట్లలో రూ.42.38 కోట్లు జమ చేశామన్నారు. ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పాఠశాల దశ చాలా కీలకమైనదన్నారు. ఈ వయస్సులో ప్రతి చిన్నారికి పోషక విలువలు కూడిన ఆహారం అవసరమన్నారు. చదువుతో పాటు క్రీడలకూ కూడా ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పాఠశాల పరిసరాలతో పాటు ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి



కనిగిరి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న మెగా పేరెంట్ టీచర్స్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే పాల్గొన్న ఉపాధ్యాయులు

# పేదల పాలిట పెన్నిధి సీఎం చంద్రబాబు

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**

కావలి, (చైతన్యరథం): నియోజకవర్గంలో వివిధ వ్యాధుల చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భారీ స్థాయిలో సహాయం అందిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు రూ. 26,18,395 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇప్పటి వరకు కావలి నియోజకవర్గం నుండి వచ్చిన 1125 అప్లికేషన్లలో 796 మందికి రూ. 6,85,24,977 విలువైన చెక్కులను పంపిణీ చేశాం. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో రాష్ట్రంలోనే కావలి ప్రథమ స్థానంలో నిలిచింది" అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య సహాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కావలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. "రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా, సీఎం ఇచ్చిన హామీల కంటే ఎక్కువ పథకాలు అమలు చేస్తున్నారు" అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. త్వరలో కావలి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్ట బోతున్నామని ఎమ్మెల్యే ప్రకటించారు. "కొత్త రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి..కావలి నియోజకవర్గంలో రైతులు సంతోషంగా ఉన్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# కసాయి కాకాణి వల్లే ప్రజలకు కష్టాలు

**యువనేత సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ధ్వజం**



సర్వేపల్లి, (చైతన్యరథం): వెంకటాచలం మండలంలోని తిరుమలమ్మపాళెంను కండలేరు వరద ముంచెత్తిన నేపథ్యంలో నాయకులతో కలిసి గ్రామాన్ని సందర్శించిన సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామస్తుల కష్టాలను స్వయంగా చూసి వారికి ధైర్యం చెప్పారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కండలేరు వాగు పొంగి తిరుమలమ్మపాళెంను ముంచెత్తిందన్నారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామస్తులు బోటులో రాకపోకలు సాగిస్తున్నారన్నారు. ఇంత మంది ప్రజల ఇబ్బందులకు కారణం మహానుభావుడు కాకాణేనని విమర్శించారు. 2019లో మంత్రిగా తిరుమలమ్మపాళెం హైలెవల్ బ్రిడ్జికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నిధులు సాధించి శంకుస్థాపన చేశారని, పనులు ప్రారంభమయ్యే సమయంలో అధికారం మారడంతో కాకాణి బ్రిడ్జి నిర్మాణాన్ని అర్థంతరంగా అడ్డుకున్నాడన్నారు. ఆయనైనా చేశాడా అంటే..ఐదేళ్లు ఆ బ్రిడ్జి ఊసే ఎత్తలేదన్నారు. కాకాణి చేతకానితనంతో ఈ రోజు తిరుమలమ్మపాళెం వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. వరద ప్రవాహం భారీగా ఉండటంతో గాదెలపల్లి కోనేరు ప్రాంతానికి అసలు చేరుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి మళ్లీ నిధులు సాధించి పనులు పూర్తి చేయించే బాధ్యత మాదని భరోసా ఇచ్చారు. వేలాది ఎకరాల్లో వరినాట్లు, నారు మడులు నీటమునిగాయన్నారు. మూడు రోజులుగా గ్రామాల్లో పర్యటిస్తూ రైతుల కష్టాలను చూసి ధైర్యం చెబుతూ వస్తున్నామన్నారు. రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దల దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు.




# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెల్లడి**

మదనపల్లె, (చైతన్యరథం): బీ కొత్తకోట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0లో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యాభివృద్ధికి, విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో కల్పిస్తున్న సౌకర్యాలను గురించి వివరించారు. పాఠశాలలో నిర్వహించు సమావేశాలకు ఎస్ఎంసీ సభ్యులు తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబాలపల్లి నియోజకవర్గ పోల్ కో కన్వీనర్ కుడుం శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ తాజ్, మండల అధ్యక్షులు నారాయణస్వామి రెడ్డి, టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, సురేంద్ర, రాజా, ప్రకాష్, మైనారిటీ నాయకులు మస్తాన్, రియాజ్, ప్రసాద్, నాగరాజ, శరత్, దేవరవంటి కుమార్, బీరంగి గోపి, హై స్కూల్ ఛైర్మన్ ఎం రవణమ్మ, మోడల్ స్కూల్ ఛైర్మన్ రమణ, జిల్లా అకౌంట్స్ ఆఫీసర్ అహమ్మద్ భాషా, రెడ్డి శేఖర్, భాస్కర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# తల్లిదండ్రులే తొలి గురువులు

**ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు వెల్లడి**

ఒంగోలు, (చైతన్యరథం): నగరంలోని పీవీఆర్ బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశానికి ఒంగోలు శాసనసభ్యు దామచర్ల జనార్దన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ఎమ్మెల్యే జనార్దన్ గారు అన్నారు. విద్యాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో 65 లక్షల మంది విద్యార్థుల తల్లి ఖాతాలో తల్లికి వందనం పథకం ద్వారా 87 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జీవితంలో పిల్లలు సక్రమమైన మార్గంలో పయనించడానికి వారి తల్లిదండ్రులే తొలి గురువులనీ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో నడవడానికి చదువు ఒక్కటే మార్గం అన్నారు. నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ వాడకం వల్ల వారి జీవిత మనుగడకు తీవ్ర దుష్ఫలితాలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసిందని అన్నారు. విద్యాభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ను జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని కోరారు. చదువే భవిష్యత్ లో పిల్లలకు మంచి ఆస్తి అని శాసనసభ్యులు జనార్దన్ గారు పేర్కొన్నారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

## ప్రతి సమస్య పరిష్కరిస్తామన్న పరిటాల శ్రీరామ్



ధర్మవరం, (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్లోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు అర్జీలు ఇవ్వడానికి తరలివచ్చారు. అత్యధికంగా ఇంటి స్థలం, ఇల్లు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు కావాలని మహిళలు అర్జీలను పరిటాల శ్రీరామ్‌కు అందజేశారు. మరి కొంతమంది కరెంటు సమస్యలను, అదేవిధంగా టిడ్కో ఇళ్లపై ఆర్జీలను సమర్పించారు. సమస్యలన్నింటిని విన్న పరిటాల శ్రీరామ్ సమస్యలన్నింటికీ అధికారుల ద్వారా పరిష్కారం చూపుతామని అర్జీదారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో అత్యధికంగా చెత్త తరలింపు మురికి కాలువలలోని సిల్ట్ ఎత్తివేయడంలో సమస్యలు ఎదురవుతున్నాయని తక్షణమే మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో చెత్త తరలింపు సమస్య, మురికి కాలువల సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడుతానని శ్రీరామ్ అన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పరిటాల శ్రీరామ్ దృష్టికి వార్డుల్లోని సమస్యలను తెలియజేశారు అత్యధికంగా వార్డులలో మురికి కాలువలపై స్లాబ్స్ పాడైపోయాయని వాటి స్థానంలో కొత్త స్లాబ్స్ వేయాలని తెదేపా నాయకులు కోరారు.

## రాప్తాడులో ఎమ్మెల్యే సునీత ప్రజాదర్బార్

రాప్తాడు(చైతన్యరథం): అనంతపురం రూరల్ మండలం, రాచానపల్లి పంచాయతీ, సిండికేట్ నగర్‌లో రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలు స్వీకరించి, సమస్యలు పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు స్థానికంగా ఉన్న అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించారు.





## పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువొక్కటే

### పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి

ఆమడగూరు, (చైతన్యరథం): మండలంలోని మోడల్ స్కూల్ మరియు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు ఇస్తుందని తెలిపారు. మన పిల్లల తలరాత మార్చగలిగే శక్తి చదువుతోనే సాధ్యమన్నారు.



గడివేములలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దండి

## టీచర్లు, తల్లిదండ్రులకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు



మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలోని వివిధ కళాశాలలు, పాఠశాలల్లో మెగా పీటీఎం(పేరెంట్స్, టీచర్స్ మీటింగ్)3.0 కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని గుడిబండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మడకశిర పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎం కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ విద్య అనేది ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యమైన అంశం. కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో విద్యారంగాన్ని అనేక సంస్కరణలతో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తోంది. తెలుగువారిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబుగారు పనిచేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు గత వైసీపీ పాలన చేతిలో నలిగిపోయిన విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతో కృషి చేస్తున్నారు. విద్యార్థులు తమకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సైతం నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది. ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టే విధంగా విద్యారంగంలో మార్పులు తీసుకువచ్చేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరితపిస్తున్నారు. పేదరికంలో ఉన్న విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి. వారి తల్లిదండ్రులు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు తమ పిల్లల చదువుకు సంబంధించిన విషయాలపై ఉపాధ్యాయులు, అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలి. తమ పిల్లలు ఏ రంగంలో ముందున్నారు, ఏ రంగంలో వెనుక ఉన్నారు అనే విషయాలను తెలుసుకుని వాటిని సరిదిద్దేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, రాష్ట్ర కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

### పాల్గొన్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

రేణిగుంట, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఎంతో దూర దృష్టితో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం లక్ష్యంగా కష్టపడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో సదుపాయాలను పరిశీలించే విధంగా పేరెంట్స్ ను మోటివేట్ చేస్తున్నారన్నారు. దీనిద్వారా పాఠశాల అభివృద్ధికి సలహాలు సూచనలు తీసుకుని విద్యార్థులకు మెరుగైన వ్యక్తి అందించగలుగుతామని తెలిపారు, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



# మెగా పీటీ సమావేశాలతో విద్యార్థుల బంగారు భవితకు పునాది

## ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు




ఉత్తరాంధ్ర, (చైతన్యరథం): విశాఖపట్నంలోని వీఎస్ కృష్ణా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండలం రెల్లివలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పూసపాటిరేగ జూనియర్ కళాశాల, జిల్లాపరిషత్ పాఠశాలలలో ఘనంగా నిర్వహించిన 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0' కార్యక్రమానికి శాసన మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీటీఎం 3.0 సమావేశాలు విద్యారంగంలో పరివర్తనకు నాంది అన్నారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, నారా లోకేష్ కార్యదక్షతలతో విద్యాలయాల్లో వినూత్న కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం విద్యాలయాల్లో 'అభ్యసన దిక్సూచి' విధానాన్ని అమలు చేస్తోందని, ఇది నైపుణ్యాల గుర్తింపు ద్వారా ఉపాధి కల్పనకు విశేషంగా దోహదపడుతుందని అన్నారు. భవిష్యత్తు ఉపాధి కల్పనకు పునాదులుగా విద్యాలయాలను తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. వీఎస్ కృష్ణా కళాశాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. రెల్లివలస హైస్కూల్లో దాతల విరాళాలతో ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రభుత్వ విప్ వేపాడ ప్రారంభించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థిని, విద్యార్థుల లక్ష్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటినుంచే కష్టపడి చదవాలన్నారు. పూసపాటిరేగ జూనియర్ కళాశాలలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుతో కలిసి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లితండ్రులను అభినందించి బహుమతులు అందజేశారు. పూసపాటిరేగ పాఠశాలలో ఉపాధ్యాయులు వేపాడ చిరంజీవిరావును సత్కరించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో చూపిస్తున్న చొరవ పట్ల కృతజ్ఞతలు తెలియజేసారు.

# వాణిజ్య వత్తిళ్లకు అతీతంగా రష్యా ఇంధన సరఫరా

## భారత్ అభివృద్ధి కోసం మరింత పెంచుతామన్న పుతిన్




భారత పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ భారత్, రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ ఆ దేశాభివృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి, రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ అశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారన్నారు. భారత్, యురేషియా ఆర్థిక సంఘం 'మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్, రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయన్నారు. దాదాపు 36 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.

### ఉగ్రవాదంపై పోరుకు కలిసి నడుస్తాం: ప్రధాని మోదీ

మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరుకు భారత్, రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి గతేడాది రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్, సిటీ కాన్సర్ట్ హాల్లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ31, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయన్నారు. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# గడువు తీరిన ఆలయ డిపాజిట్లను తిరిగిచ్చేయండి

## సహకార బ్యాంకులకు సుప్రీం ధర్మాసనం ఆదేశం



ఆలయాలకు చెందిన డబ్బును ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కో-ఆపరేటివ్ బ్యాంకులను రక్షించేందుకు ఉపయోగించొద్దంటూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ సొమ్ము పూర్తిగా దేవుడికి చెందినదని తేల్చి చెప్పింది. ఆ నిధులను ఆలయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. సహకార బ్యాంకులకు ఆదాయ వనరుగా లేదా అవి మనుగడ సాగించేందుకు ఆలయ నిధులు ఉపయోగించొద్దని సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. కేరళలోని తిరునెల్లి దేవస్థానం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు గతంలో ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ మనాంతవాడి కో-ఆపరేటివ్ అర్బన్ సొసైటీ లిమిటెడ్, తిరునెల్లి సర్వీస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సహా కొన్ని సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారిస్తూ న్యాయస్థానం పైవ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంగా... "మీరు ఆలయ డబ్బును ఉపయోగించి బ్యాంకును రక్షించాలనుకుంటున్నారా! కష్టాల్లో ఉన్న ఒక సహకార బ్యాంకులో డబ్బు ఉంచే బదులు, ఎక్కువ వడ్డీ ఇచ్చే జాతీయ బ్యాంకుకు నిధులను మార్చాలని ఆదేశించడంలో తప్పేముంది?" అని జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంకుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆ వాదనలతో ధర్మాసనం ఏకీభవించలేదు. "మీరు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవాలి. కస్టమర్లను, డిపాజిట్లను ఆకర్షించలేకపోతే అది మీ సమస్య" అని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేవుడి డబ్బును తిరిగి చెల్లించడానికి సమయం పొడిగించాలని కోరుతూ మాత్రమే కో-ఆపరేటివ్ బ్యాంకులు హైకోర్టును ఆశ్రయించడానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ బ్యాంకుల పిటిషన్లను విచారించడానికి మాత్రం నిరాకరించింది. తిరునెల్లి దేవస్థానం ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసిన ఐదు సహకార బ్యాంకులు గడువు ముగిసినా, తిరిగి చెల్లించాలని పదేపదే అడిగినా.. డబ్బు ఇవ్వడానికి నిరాకరించాయి. దీంతో దేవస్థానం హైకోర్టును ఆశ్రయించింది. విచారణ తర్వాత రెండు నెలల్లోగా దేవస్థానం డిపాజిట్ మొత్తాన్ని తిరిగివ్వాలని బ్యాంకులను హైకోర్టు ఆదేశించింది.



# అరుపులు, కేకలు, గందరగోళాలు ఆపండి

## స్వపక్ష సభ్యులపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఆగ్రహం

పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఇతర అంశాలపై ప్రతిపక్షాలు ఆందోళనలు లేవనెత్తుతుండడంతో పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు నెలకొంటుండడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పార్లమెంటులో చర్చించడానికి గందరగోళం సృష్టించాల్సిన అవసరం లేదని ప్రతిపక్షాలను విమర్శించారు. ఇక్కడ దేశం కోసం, ప్రజల కోసం మాట్లాడాలే తప్ప, అరిచి గందరగోళం సృష్టించొద్దని సహచర ఎంపీలకు సూచించారు.. "నేను మొదటినుంచీ ఇదే చెబుతున్నాను. సోనియాగాంధీతో సహా నా పార్టీ నాయకులకు ఈ విషయం బాగా తెలుసు, పార్టీలో నేను ఒంటరిని కావచ్చు. కానీ, ప్రజలు తమకు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడానికి నన్ను ఎన్నుకున్నారు. అంతేకానీ ఇక్కడ అరవడానికి, గందరగోళం సృష్టించడానికి కాదు. వారి కోసం, దేశం కోసం నా తెలివితేటలు ఉపయోగించి మాట్లాడాలనే ఉద్దేశంతో నన్ను ఇక్కడికి పంపారు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ మాట్లాడుతూ సభా సమయాల్లో డ్రామాలు వద్దని, చట్టసభల్లో చర్చలు తప్పనిసరని ప్రతిపక్షాలకు హితవు పలికారు. అయినప్పటికీ సమావేశాలు మొదలైన తొలిరోజు నుంచి వివిధ విషయాలపై ప్రతిపక్షాలు ఆందోళన చేస్తుండడంతో తరచూ సభా కార్యకలాపాల్లో ప్రతిష్టంభన నెలకొంది. ఈ నేపథ్యంలో థరూర్ ప్రతిపక్షాలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



# దుబాయ్ హైదరాబాద్ విమానాలకు బాంబు బెదిరింపులు

## అప్రమత్తమయిన అధికారులు, సురక్షితంగా ల్యాండింగ్

హైదరాబాదుకు వచ్చే విమానాలే లక్ష్యంగా వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. శుక్రవారం దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తోన్న ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ క్రమంలో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ కే526 విమానం దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తోంది. ఈ క్రమంలో విమానాన్ని పేల్చేస్తామంటూ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి ఎయిర్పోర్ట్ కస్టమర్ సపోర్ట్ కేంద్రానికి ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎయిర్పోర్టులో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందికి దింపారు. ఆ తర్వాత విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. కాగా గురువారం కూడా హైదరాబాదుకు వచ్చే విమానాలు లక్ష్యంగా బాంబు బెదిరింపులు వచ్చాయి. సౌదీ అరేబియాలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విమానాన్ని అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఆత్యవసరంగా ల్యాండ్ చేసి, తనిఖీలు చేశారు. షార్జా నుంచి హైదరాబాద్ వస్తున్న మరో విమానానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఈ క్రమంలో దాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

# ప్రజారోగ్యానికే పాన్ మసాలా పన్నులు

పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకులోక్‌సభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నారు. 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు, 2025' పై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు, ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని వెల్లడించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు విధిస్తారు. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీలో గరిష్ట శ్లాబు 40 శాతం విధిస్తున్నట్లు చెప్పారు. సెస్సు వల్ల జీఎస్టీ రెవెన్యూపై ఎలాంటి ప్రభవమూ పడబోదని వివరించారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధించనున్నట్లు తెలిపారు. 2010-2014 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

# కొలిక్కిరాని ఇండిగో వ్యవహారం

## దర్యాప్తు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం

నిర్వహణపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దాంతో వేలాది మంది ప్రయాణికులు అవస్థలు పడుతుండగా, ఈ గందరగోళం ఇప్పుడప్పుడే కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. శుక్రవారం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా ఈ విచారణలో భాగంగా అధికారులు సిఫార్సులు చేయనున్నారు. ఇక ప్రస్తుత పరిస్థితులపై పౌరవిమానయాన శాఖ నిరంతరం సమీక్ష జరుపుతోంది. విమాన కార్యకలాపాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటోంది.. ప్రయాణికులకు ఎప్పటికప్పుడు అప్డేట్లు అందించేలా 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమును ఏర్పాటు చేసింది. విమానయాన సంస్థలతో సమన్వయం, ప్రస్తుత సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో దీనిని అందుబాటులోకి తెచ్చారు. కంట్రోల్ రూమ్కు కాల్ చేయడానికి 011-24610843, 011-24693963, 086503-91859 నెంబర్లను అందుబాటులో ఉంచారు.





# ట్రంప్ ఆంక్షలు ఫలించవు

**పుతిన్ భారత పర్యటనపై 'చైనా' వ్యాఖ్యలు**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనను ప్రపంచ దేశాలు ఆసక్తిగా చూస్తున్నాయి. అమెరికా ఆంక్షలు, సుంకాల మధ్య ఆయన భారత్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ క్రమంలో చైనా మీడియా కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రపంచంలో ఏ దేశమూ ఒంటరి కాదన్న స్పష్టమైన సందేశాన్ని పుతిన్ పర్యటన చాటుతోందని అభిప్రాయపడింది. చైనా ఫారిన్ అఫైర్స్ యూనివర్సిటీలోని ప్రొఫెసర్ లీ హైడాంగ్ గ్లోబల్ టైమ్స్‌తో మాట్లాడుతూ పుతిన్ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్-రష్యా ఎవరిపైనా ఆధారపడకుండా, తమ సామర్థ్యాలను తామే సొంతంగా, మరింత శక్తిమంతంగా తయారుచేసుకోవాలని నిర్ణయించుకున్నాయని అర్థమవుతోందన్నారు. ఇరు దేశాలమధ్య సమన్వయం, సహకారమే అందుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఉభయ పక్షాలూ పరస్పర మద్దతుతో బలమైన బంధాన్ని ఏర్పరచుకున్నాయన్నారు. ఫలితంగా అమెరికా సహా పశ్చిమ దేశాల ఆంక్షలు, ఒత్తిడి అంతగా ఫలించకపోవచ్చని విశ్లేషించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం రాత్రి పుతిన్ దిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పశ్చిమ దేశాల ఆంక్షల నేపథ్యంలో పుతిన్, మోదీ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికాతో భారత్ సంబంధాలు కొంత దెబ్బతిన్న నేపథ్యంలోనూ ఇది కీలకంగా మారింది.

# మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి

**బాలలకు సోషల్ మీడియా నిషేధంపై ప్రపంచ దేశాలకు ఆస్ట్రేలియా పిలుపు**



పదహారేళ్లలోపు వయసున్నవారు సోషల్ మీడియా వాడకుండా నిషేధిస్తూ చట్టం తెచ్చిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. డిసెంబర్ 10నుంచి అమలుకు సిద్ధమైన విషయం తెలిసిందే. గడువుకు ముందే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మొదలైన సోషల్ మీడియాల్లో అక్కడి పిల్లలను మెటా బ్లాక్ చేస్తోంది. పిల్లలను సోషల్ మీడియాలకు దూరంగా ఉంచడానికి తాము తీసుకుంటున్న చర్యలను ప్రపంచ దేశాలు అనుసరించాలని ఆస్ట్రేలియా ఇంటర్నెట్ రెగ్యులేటరీ సూచించింది. 16 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే నిర్ణయం గురించి మొదట తాను ఆందోళన చెందానని.. కానీ ఈ విధానాన్ని చాలామంది తల్లిదండ్రులు ఆహ్వానిస్తుండడంతో తన ఆలోచనను మార్చుకున్నానని ఇ-సేఫ్టీ కమిషనర్ జూలీ ఇన్మాన్ గ్రాంట్ పేర్కొన్నారు. దేశంలోని పిల్లలపై సోషల్ మీడియా బ్యాన్ విధించడాన్ని ప్రపంచదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని.. ఈ విషయంలో అన్ని దేశాలకు ఆస్ట్రేలియా ఉదాహరణగా నిలవనుందన్నారు. పిల్లల ఖాతాలు బ్లాక్ చేస్తున్న నేపథ్యంలో అందులో ఉన్న ఫొటోలు, ఇతర డేటాను డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా సోషల్ మీడియా సంస్థలు వారికి సూచించాయి.

పదహారేళ్ల కన్నా తక్కువ వయసున్నవారు సోషల్ మీడియాను వాడకుండా నిషేధిస్తూ చేసిన చట్టంవల్ల వేలాది టీనేజర్ల సామాజిక మాధ్యమ ఖాతాలు ప్రభావితం కానున్నాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ ప్రభుత్వం మాత్రం చట్టం అమలుచేస్తామని స్పష్టం చేసింది. ఈ నిబంధనలు ఉల్లంఘించిన సోషల్ మీడియా ఖాతాలపై పెద్దమొత్తంలో జరిమానాను విధిస్తామని ఆస్ట్రేలియా ప్రభుత్వం వెల్లడించింది. టిక్‌టాక్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, రెడిట్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ తదితర మాధ్యమాలకు ఈ చట్టం వర్తించనుంది. ఇది అమల్లోకి వస్తే.. ప్రపంచంలోనే ఈ తరహా నిబంధనలు ఉన్న తొలి చట్టంగా ఇది నిలవనుంది.

# మునీర్.. సూపర్ పవర్

## సీడీఎఫ్ చేతికే అణ్వాయుధాల నిర్వహణ

## అపరిమిత అధికారాలు కట్టబెట్టిన పాక్



పాకిస్తాన్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం దేశ రక్షణ వ్యవస్థలో కీలకమైన మార్పు తీసుకొచ్చింది. కొత్తగా సృష్టించిన, అత్యంత శక్తివంతమైన సైనిక పదవి అయిన పాకిస్తాన్ మొదటి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్)గా ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌ను నియమించింది. పాకిస్తాన్ దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిమ్ మునీర్‌ను ఐదేళ్ల కాలానికి చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సీఓఏఎస్)గా ఏకకాలంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్‌గా నియమిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఆమోదించారు. ఈ సీడీఎఫ్ పదవి పాక్ త్రివిధ దళాలైన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌పై అధికారాన్ని కల్పిస్తుంది.

అదే సమయంలో పాకిస్తాన్ అణ్వాయుధాలు, క్షిపణి వ్యవస్థలను నిర్వహించే నేషనల్ స్ట్రాటజిక్ కమాండ్‌పైనా అసిమ్ మునీర్‌కు పర్యవేక్షణ అధికారాన్ని కల్పిస్తుంది. దీంతో ఆ దేశంలోనే అత్యంత శక్తివంతమైన సైనిక అధిపతిగా అసిమ్ మునీర్ మారిపోయారు. ఇక ఈ సీడీఎఫ్‌కు పాకిస్తాన్ అధ్యక్షుడితో సమానంగా జీవితకాలం చట్టపరమైన విచారణల నుంచి మినహాయింపు లభిస్తుంది. 27వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ సీడీఎఫ్ పదవిని గత నెలలోనే ఏర్పాటు చేశారు. గతంలో రద్దు చేసిన ఛైర్మన్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ స్థానంలో ఈ సీడీఎఫ్‌ను పాక్ ప్రభుత్వం తీసుకువచ్చింది.

ఈ సీడీఎఫ్ పదవి ద్వారా పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, నేవీ మొత్తం 3 సేవలు అసిమ్ మునీర్ ఆధీనంలోకి వెళ్లనున్నాయి. ఈ పదవి.. దశాబ్దాల్లో పాకిస్తాన్‌లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా అసిమ్ మునీర్‌ను మార్చేసింది. ఈ సీడీఎఫ్.. అసిమ్ మునీర్‌కు నేషనల్ స్ట్రాటజిక్ కమాండ్‌పై పర్యవేక్షణను కల్పిస్తుంది. దానివల్ల దేశ అణ్వాయుధాలు, మిసైల్ సిస్టమ్‌లను కంట్రోల్ చేసే శక్తిని కలిగి ఉంటారు. ఇక పాకిస్తాన్ దేశ చరిత్రలో ఐదు నక్షత్రాల ర్యాంక్ అయిన ఫీల్డ్ మార్షల్ హోదాతోపాటు.. సీఓఏఎస్, సీడీఎఫ్ సంయుక్త కమాండ్‌ను ఒకే సమయంలో నిర్వహించిన మొట్టమొదటి సైనిక అధికారిగా అసిమ్ మునీర్ చరిత్రలోకి ఎక్కారు. 1965 యుద్ధ సమయంలో జనరల్ అయూబ్ ఖాన్ తర్వాత ఈ ఫీల్డ్ మార్షల్ బిరుదును పొందిన రెండో ఆర్మీ అధికారి కూడా అసిమ్ మునీర్ కావడం గమనార్హం.

### చట్టపరమైన రక్షణ, పర్యవేక్షణ తగ్గింపు

ఈ కొత్త సీడీఎఫ్ నియామకం ద్వారా సైనిక అధిపతికి అసాధారణమైన చట్టపరమైన రక్షణ లభిస్తుంది. సీడీఎఫ్ అసిమ్ మునీర్‌కు దేశాధ్యక్షుడితో సమానమైన చట్టపరమైన రక్షణ ఉంటుంది. ఈ హోదా పొందిన వారికి జీవితకాలంపాటు ఎలాంటి న్యాయపరమైన విచారణలు ఎదుర్కొకుండా మినహాయింపు లభిస్తుంది. ఈ సవరణలు త్రివిధ దళాలపై.. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి ఉండే పర్యవేక్షణను కూడా తగ్గిస్తాయి. ఇకపై వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ నియామకానికి సీడీఎఫ్ సిఫార్సు చేస్తే.. దాన్ని పాక్ ప్రభుత్వం ఆమోదించాల్సి ఉంటుంది. గతంలో ఈ నియామకాలు చేసే అధికారం కేవలం ప్రభుత్వానికి మాత్రమే ఉండేది.

# వజ్రాల 'గుడ్డు' మింగిన దొంగ!

**దొంగను గుర్తించి లాకెట్ బయటకు తీసిన పోలీసుల**



రూ.లక్షలు విలువ చేసే వజ్రాలు పొదిగిన గుడ్డు ఆకారంలోని ఓ లాకెట్‌ను న్యూజిలాండ్‌కు చెందిన ఓ దొంగ మింగేసిన అనూహ్య ఘటన ఆక్లాండ్లో చోటుచేసుకుంది. దుకాణ యజమాని ఫిర్యాదు చేయడంతో గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు దొంగను గుర్తించి లాకెట్‌ను 'సహజ పద్ధతి'లో స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. సెంట్రల్ ఆక్లాండ్‌లోని ప్యాట్రిడ్జ్ జ్యువెలర్స్‌లో 32 ఏళ్ల వ్యక్తి వజ్రాలు పొదిగిన గుడ్డు ఆకారంలో ఉన్న ఓ లాకెట్‌ను మింగేసినట్లు ఆభరణాల వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు అతడిని అరెస్టు చేశారు. ఆ లాకెట్‌లో 60 తెల్ల వజ్రాలు, 15 నీలమణులు, 18 క్యారెట్ల చిన్న బంగారు ఆక్టోపస్ బొమ్మ ఉన్నట్టు ఆభరణాల వ్యాపారి తెలిపారు. దీంతో నిందితుడికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, సహజ పద్ధతిలో లాకెట్‌ను బయటకు తీసినట్టు న్యూజిలాండ్ పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం అతడు వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నాడన్నారు. అదే ఆభరణాల దుకాణం నుంచి నిందితుడు ఓ ఐప్యాడ్‌ను కూడా దొంగిలించి నట్టు గుర్తించామన్నారు. కేసులో దర్యాప్తు కొనసాగుతోందని.. విచారణ కోసం నిందితుడిని డిసెంబర్ 8న కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలిపారు.

# ఆ గ్లూకోజ్ మానిటర్ల వాడకం ఆపండి

**అమెరికా ఎఫ్‌డిఏ హెచ్చరికలు**



గ్లూకోజ్ మానిటర్ల విషయంలో అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరికలు చేసింది. 'అబాట్ డయాబెటిస్ కేర్' తయారుచేసిన గ్లూకోజ్ మానిటర్లు సరిగా పనిచేయకపోవడం.. ఏడుగురి మరణానికి, వందలమంది గాయపడేందుకు కారణమైందని వెల్లడించింది. వాటి వాడకాన్ని ఆపాలని సూచించింది. ఫ్రీ స్టైల్ లిబ్రే 3, ఫ్రీ స్టైల్ లిబ్రే 3 ప్లస్‌లో తప్పుడు రీడింగులు రావొచ్చని ముందస్తు హెచ్చరిక చేసింది. అబాట్ నిర్వహించిన అంతర్గత తనిఖీల్లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. నవంబర్ వరకు ఈ మానిటర్ల వాడకంవల్ల 736 ప్రతికూల ఘటనలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని అబాట్ వెల్లడించింది. అందులో 57 అమెరికాలోనే వెలుగుచూశాయని తెలిపింది. అమెరికా వెలుపల ఏడు మరణాలు సంభవించాయని పేర్కొంది. ఈ సంస్థ అమెరికాలో 30 లక్షల పరికరాలు విక్రయించగా.. ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, నార్వే, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, యూకేల్లో లక్షల్లో ఈ పరికరాలు అమ్ముడయ్యాయి. దీంతో సదరు సంస్థ పెద్ద సంఖ్యలో ఆ పరికరాలను రీకాల్ చేసింది. మధుమేహం ప్రభావం నుంచి సురక్షితంగా ఉండేందుకు ఆ బాధితులు కచ్చితమైన గ్లూకోజ్ రీడింగులపై ఆధాపడుతుంటారు. ఆ రీడింగులో లోపాలు వారికి ప్రమాదకరంగా పరిణమిస్తాయి. అసలు ఈ సమస్యకు గల కారణాన్ని గుర్తించామని, ప్రభావితమయ్యే అవకాశం ఉన్న వినియోగదారులకు పరిష్కారం చూపేలా చర్యలు ప్రారంభించామని సదరు కంపెనీ వెల్లడించింది.

# అవతార్ స్క్రీన్‌మీద వారణాసి సర్‌ప్రైజట!

హీరో మహేష్‌తో దర్శకధీరుడు రాజమౌళి భారీస్థాయిలో తెరకెక్కిస్తోన్న చిత్రం 'వారణాసి'. తాజాగా దీనికి సంబంధించిన ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్–3లోనూ 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్టు హాలీవుడ్ మీడియా కథనాలు రాస్తోంది. సోషల్ మీడియాలో షేర్ అవుతోన్న న్యూస్ కంటెంట్ ఏంటంటే –అవతార్' డైరెక్టర్ జేమ్స్ తెరకెక్కించిన 'అవతార్–3' (అవతార్– ఫైర్ అండ్ యాష్)లో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారని. డిసెంబర్ 19న 'అవతార్–3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్టు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్.. రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా..మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కు మంచి స్పందన దక్కింది. 2027



వేసవిలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## చంద్రబాబు బయోపిక్‌లో నటిస్తా



అవకాశం వస్తే ఏపీ సీఎం చంద్రబాబు బయోపిక్‌లో నటించడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మను శివరాజ్‌కుమార్ శుక్ర వారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

దర్శనానంతరం పండితులు ఆయనకు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన శివరాజ్‌కుమార్.. విప్లవ పార్టీ నాయకుడు గుమ్మడి నర్సయ్య బయోపిక్‌లో నటిస్తున్నట్టు తెలిపారు. రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రంలో తాను మంచి పాత్ర పోషిస్తున్నట్టు చెప్పారు.

## ఒకే ఒక్కడు.. సందీప్ వంగా

అర్జున్‌రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ చిత్రాలతో క్రేజీ దర్శకుడిగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు సందీప్‌రెడ్డి వంగా. ప్రస్తుతం ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'స్పిరిట్'ను



తెరకెక్కిస్తున్నాడు. ప్రభాస్ క్రేజ్, సందీప్ వంగా స్టయిల్‌కున్న డిమాండ్‌తో ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. ఇక ఈ సినిమాను ప్రముఖ సంస్థ టీ–సిరీస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇదిలా వుంటే.. సందీప్ వంగా టీ–సిరీస్‌తో బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు చేసేందుకు ఒప్పందం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఏకంగా మూడు చిత్రాలను ఈ బ్యానర్‌లో చేసేందుకు డీల్ కుదుర్చుకున్నట్లు సినీ సర్కిల్స్ టాక్. బాలీవుడ్ బ్యానర్‌తో ఇంత పెద్ద డీల్ సైన్ చేసిన తొలి తెలుగు దర్శకుడిగా సందీప్ నిలిచాడనే చెప్పాలి. అయితే, ఈ డీల్ ప్రకారం తొలి సినిమాను ప్రభాస్‌తో చేస్తున్న సందీప్, తన తరువాతి రెండు చిత్రాలను ఎవరితో చేస్తాడా? అనేది ఆసక్తికరం.

## పుష్ప-2 పిక్ షేర్ చేసిన బన్నీ



ఇండియన్ సినిమా దగ్గర సెన్సేషనల్ హిట్ సినిమా ఏదీ అంటే ఠక్కున బాహుబలి అని చెప్తుంటారు. కానీ దానికిమించిన హిట్‌గా భారీ వసూళ్లు సాధించిన చిత్రమే అల్లు అర్జున్ నటించిన –పుష్ప. దీనినుంచి వచ్చిన పార్ట్–2 రికార్డులు తిరగరాసి.. ఇండియన్ సినిమా హైయెస్ట్ గ్రాసర్‌గా సెన్సేషన్ సెట్ చేసింది. డిసెంబర్ 5తో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లు అర్జున్ స్పెషల్ పిక్‌ని షేర్ చేసి.. అంతే స్పెషల్ పోస్ట్‌తో వచ్చాడు. పుష్ప–2 క్లైమాక్స్ పోర్షన్‌లో దర్శకుడు సుకుమార్‌తో డిస్కస్ చేస్తున్న పిక్‌ని షేర్ చేస్తూ.. 'పుష్ప చిత్రం కోసం ఐదేళ్ల శ్రమ.. సినిమా యూనిట్‌తో ప్రయాణం ఎప్పటికి మర్చిపోలేనిది' అంటూ మెమరీని పంచుకున్నాడు. అలాగే అంతకుమించిన ప్రేమని అందించిన ఆడియెన్స్‌కి ధన్యవాదాలు చెప్పాడు. బన్నీ పోస్టు వైరల్‌గా మారింది.

## ఓటీటీల్లో సినిమాల సందడి







ఇటీవల థియేటర్ల వద్ద సందడి చేసిన తెలుగు, తెలుగేతర సినిమాలు వరుసపెట్టి ఓటీటీ దారిపట్టాయి. చిన్న సినిమాగా వచ్చి ఆకట్టుకున్న రాజు వెడ్స్ రాంబాయి, దానికి ముందు వచ్చి సర్‌ప్రైజింగ్ హిట్టందుకున్న "ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో" ఫైనల్‌గా ఓటిటి రిలీజ్‌కి వచ్చేశాయి. ఈ సినిమాని జీ సొంతం చేసుకోగా.. కూల్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇవాళ్టినుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమాలో టీనా శ్రావ్య హీరోయిన్‌గా నటించగా సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు. ఇక సుధీర్‌బాబు హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా "జటాధర". వరుస పరాజయాలు తర్వాత సుధీర్‌బాబు ఈ సినిమాపై మంచి నమ్మకంతో విడుదల చేసాడు కానీ అంచనాలు అందుకోలేదు. అయితే సినిమా థియేటర్స్ నుంచి ఇప్పుడు ఫైనల్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో సంస్థ సొంతం చేసుకోగా.. ఇవాళ్టి నుంచి స్ట్రీమింగ్‌కి వచ్చింది. సినిమాలో బాలీవుడ్ స్టార్ నటి సోనాక్షి సిన్హా కీలక పాత్ర పోషించగా.. ఆమె ఈ సినిమాతోనే టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది.

రష్మిక మందన్నా మెయిన్ లీడ్‌లో యువ నటుడు దీక్షిత్‌శెట్టి మేల్ లీడ్‌గా దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన రీసెంట్ సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". మంచి బజ్ నడుమ రిలీజైన సినిమా అంచనాలు అందుకొని హిట్ అయ్యింది. మెయిన్‌గా టాక్సిక్ రిలేషన్ షిప్‌లపై వచ్చిన సినిమా యువతను ఆకట్టుకుంది. ఫైనల్‌గా ఈ సినిమా థియేటర్లు నుంచి ఓటీటీలోకి అందుబాటులో వచ్చేసింది. సినిమాని నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక ఇందులో నేటినుంచి పాన్ ఇండియా భాషల్లో సినిమా వచ్చేసింది. ఈ సినిమాకి హేషమ్ అబ్దుల్ వాహాబ్ సంగీతం అందించగా గీతా ఆర్ట్స్ సమర్పణలో సినిమా విడుదలైంది.

ఆరు నెలలు.. తొమ్మిదిమంది మహిళల హత్యలు.. ఓ సీరియల్ కిల్లర్.. ఈ అంశాలతో రూపొందిన చిత్రం 'స్టీఫెన్'. మిథున్ బాలాజీ దర్శకుడు. 'గార్గి' ఫేమ్ గోమతి శంకర్ హీరోగా నటించారు. సైకలాజికల్ నేపథ్యంలో తీర్చిదిద్దిన సినిమా డిసెంబర్ 5నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది. తొమ్మిదిమందిని దారుణంగా చంపేసిన వ్యక్తి ఆ హత్యలు ఎందుకు.. ఎవరితో కలిసి చేశాడనే ప్రశ్నల చుట్టూ సినిమా కథ తిరుగుతుంది.

వైభవ్ కీలక పాత్రలో షెరీఫ్ దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'రణం అరం తవరేల్'. నందితా శ్వేత, తాన్య హోప్ ప్రధాన పాత్రల్లో నటించారు. తెలుగులో 'ది హంటర్: చాప్టర్–1' పేరుతో థియేటర్లలో తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు తెలుగు ఓటీటీ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

ఇక ప్రణవ్ మోహన్‌లాల్ కథా నాయకుడిగా నటించిన సినిమా 'డీయస్ ఈరే'. మిస్టరీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందింది. 'భూత కాలం', 'భ్రమ యుగం' ఫేమ్ రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో రూపొందిన మూవీ ప్రస్తుతం జియో హాట్ స్టార్ వేదికగా మలయాళ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది.



## మిస్ వరల్డ్‌తో లైఫే మారిపోయింది

1994లో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకోవడంవల్ల తన జీవితం పూర్తిగా మారిపోయిందని నటి ఐశ్వర్యారాయ్ అన్నారు. ఏ ఈవెంట్‌లో అయినా తన మార్క్ చూపి అందరినీ ఆకర్షించే ఐశ్వర్య.. తాజాగా రెడ్ సీ ఫెస్టివల్లో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో మెరిశారు. ఆ వేదికపై తన కెరీర్ గురించి మాట్లాడారు. "1994లో మిస్ వరల్డ్ పోటీల్లో అనుకోకుండా పాల్గొన్నాను. దాన్ని నేను అందాల పోటీలా భావించలేదు. కచ్చితంగా టైటిల్ నాకే రావాలని అనుకోలేదు. అంతర్జాతీయ పోటీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం అదృష్టంగా భావించి ఆ పోటీల్లో పాల్గొన్నా. ఆ సమయంలో భారతీయుల గురించి చాలా తక్కువమందికి మాత్రమే తెలుసు. ఈ విషయం నన్ను ఆశ్చర్యపరిచింది. అందుకే వేదికపై మన దేశం గొప్పతనాన్ని చెప్పాను"

"ఇక ఆ టైటిల్ గెలవడంతో నా



జీవితమే మారిపోయింది. మణిరత్నం దర్శకత్వంలో మొదటి సినిమా (ఇరువర్) చేశాను. అదే ఏడాది బాలీవుడ్ నుంచి ఆఫర్లు వచ్చాయి. తర్వాత వరుస అవకాశాలతో ఈ స్థాయిలో ఉన్నాను. నా జీవితంలో 'దేవదాస్' సినిమా ఒక మైలురాయి. ఆ చిత్రం తర్వాత కథల ఎంపిక గురించి పూర్తి అవగాహన వచ్చింది" అని ఐశ్వర్యారాయ్ చెప్పారు. తనను ఆదరిస్తోన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఐశ్వర్యారాయ్ చివరిసారి 'పొన్నియిన్ సెల్వన్–2'లో కనిపించారు. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో విక్రమ్, ఐశ్వర్యారాయ్‌బచ్చన్, జయం రవి, కార్తి, త్రిష కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది.

## అఖండ-2పై తమన్ వీడియో?

బాలకృష్ణ– బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'అఖండ 2'. శుక్రవారం విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడిన సంగతి తెలిసిందే. పోస్టుపోన్‌కు సంబంధించి నిర్మాణ సంస్థ '14 రీల్స్ ప్లస్' ప్రకటన వినా.. టీంలో ఎవరూ స్పందించలేదు. సంగీత దర్శకుడు తమన్ మాత్రం తాజాగా ఓ వీడియో షేర్ చేశారు. అందులో మిశ్రా సోదరులు (పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా) శ్లోకాలు పఠిస్తూ కనిపించారు. దీనిపై అభిమానులు స్పందించారు. సినిమా విడుదలకు మార్గం సుగమమైందని కొందరు అభిప్రాయపడగా.. రిలీజ్ డేట్ చెప్పండంటూ తమన్‌ను కొందరు కోరారు. శ్లోకాలు పఠించడం ద్వారా సోషల్ మీడియాలోనూ మంచి గుర్తింపు పొందిన మిశ్రా సోదరులు ఈ సినిమాకి వర్క్ చేయడం విశేషం.

